

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 21 జులై 2025

పేజీలు 12


## మా గోడు మీకు కనపడదా?

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వమైనా సరే మొదట ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీల సంక్షేమంపైనే గొప్పగా చెబుతారు. కానీ వసతి గృహాలు చూస్తే వారి ఆదరణ మాటలకే పరిమితం అన్న విషయం ఇట్లే అర్థమవుతుంది.తిరుపతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల వసతి గృహాల విషయంను పరిశీలిస్తే నిర్వహణ అధ్వానంగా మారింది. గత ఐదేళ్లలో ఒక్కపని చేస్తే ఒట్టు. దీంతో వసతిగృహాల్లో చేరే పేద విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో బీసీ,ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖల పరిధిలో వసతి గృహాలు, మొత్తం వందకు పైగా ఉన్నా యి. ఇందులో వేల మంది విద్యార్థులు చదువు కుంటున్నారు. అయితే వసతి గృహాల్లో సరైన వసతులు, నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. ముఖ్యంగా వేసవి మిగతా 5లో..

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 8లో


సూర్య

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా రాస్తూ... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ... అలుపెరుగని పోరాటం సాగిస్తూ... 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు సోదరులకు

మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

M.N. Bharath Kumar Reddy
Property

ROBO™ DINER



Air Bypass Road, Dasarimatam, SBI Colony, Royal Nagar, Tirupati, Andhra Pradesh 517501. Mobile : 81429 43456





## గుంతలు పూడ్చండి సారూ..!

- ప్రమాదాలకు నిలయంగా రహదారులు...
- పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు

2లో..


సూర్య

సూర్య నేటి దినపత్రిక యాజమాన్యానికి, పాఠకులకు, చందాదారులకు సిబ్బందికి

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అత్యున్నత విద్యా ప్రమాణాలకు నిలయం

ఎమరాల్డ్స్ విద్యాసంస్థలు

జూనియర్ కాలేజ్ | ప్రొఫెషనల్ అకాడమి | డిగ్రీ కాలేజ్

Courses Offered

MEC + CA/CMA
MPC + EAPCET
CEC & MEC + CS
CEC + CA/CMA

1st ALL INDIA RANK 4 Times CA/CMA

Courses Offered

B.Com.- Computers
B.Com. + CA/CMA
B.C.A. & B.Sc.
B.B.A. - Finance

LIC Road, Balaji Colony, Tirupati.

80999 45679, 80998 45678, 99663 92468, 98660 91484

# ప్రణాళిక బద్ధంగా లక్ష్యం వైపు పయనిస్తే విజయం తథ్యం

## ప్రతిభ పురస్కారాల సభలో సీనియర్ ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఎంచుకుని, ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే విజయం తథ్యమని ఐఏఎస్ సీనియర్ అధికారి, కార్మిక అడిషనల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గంధం చంద్రుడు తెలిపారు. ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్ట్ నెట్వర్క్ (ఐడీజేఎన్) తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతిలో మండల స్థాయిలో ప్రతిభ చూపిన దళిత విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. తిరుపతి కచ్చిపి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన దళిత విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహిస్తే, వారు రెట్టింపు ఉత్సాహంతో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని సూచించారు. ఆ దిశగా కార్యక్రమం నిర్వహించిన దళిత జర్నలిస్టులను ఆయన అభినందించారు. మరో ముఖ్య అతిథి రిటైర్డ్ ఎస్పీ రాజ శికామణి మాట్లాడుతూ యువత పెడదామని పట్టకుండా సరైన మార్గంలో నడవాలంటే తల్లిదండ్రు లు పాత్ర చాలా కీలకమన్నారు. ప్రతి పురస్కారాలు స్వీకరిస్తున్న విద్యార్థులు తల్లిదండ్రు లకు పేరు తెచ్చి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని సూచించారు. ఐడిజెఎన్ అంతర్జాతీయ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ ఐడిజెఎన్ ప్రపంచంలోనే ఆరు దేశాల్లో చురుగ్గా పనిచేస్తుందని, వివక్ష, అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న బాధితులకు ఐడిజెఎన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యుదయానికి దళిత జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులు తమ సమస్యలను పరిష్కరించుకుంటూనే, సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. ఐడిజేఎన్ అనేది అణ గారిన వర్గాలకు అండగా ఉంటుందని భరోసాను కల్పించేలా వ్యవహరించాలి అన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న దళిత



జర్నలిస్టులను అభినందించారు. దళితుల్లో ఐక్యతను పెంపొందించి బలీయమైన శక్తిగా ఎదిగేలా ఐడిజెన్ కృషి చేయాలని కోరారు. తొలిత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం తిరుపతి జిల్లాలోని 34 మండలాలకు చెందిన మండల టాపర్లుగా నిలిచిన దళిత విద్యార్థులకు నగదుతో కూడిన ప్రతిభ పుష్కారాల నుందించారు.

ఈ కార్యక్రమంలో ఐడిజెఎన్ రాష్ట్ర అధ్యక్షులు టి. నానాజీ (నాని), రాయలసీమ ఆర్గనైజింగ్ సెక్రటరీ హరి ప్రకాష్, జిల్లా అధ్యక్షులు డి. కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, కోశాధికారి వినయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు, దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.




## గుంతలు పూడ్చండి సారూ..!

**రామచంద్రపురం మేజర్ న్యూస్** వర్షాలు పడుతుండటంతో ప్రమాదాలకు నిలయంగా ఆర్ అండ్ బి రహదారులు మారాయి. పరమాల నుంచి అనుప్పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఉండడంతో వర్షపు నీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులకు రోడ్డుపై నీటిలో గుంతలు కనిపించక ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలు అవుతున్నారు. టీటీ కండ్రిగ సమీపంలో ఉన్నా గుంతలలో సోమవారం సాయంత్రం ద్రూచక్ర వాహనం బోల్తా కొట్టి ఇరువురికి గాయాలయ్యాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చాలని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్లపదలను తొలగించమని పలువురు కోరుతున్నారు.

## గంగమ్మ సేవలో న్యాయమూర్తి కీర్తన



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను మదనపల్లి జూనియర్ సివిల్ జడ్జి కీర్తన దర్శించుకున్నారు. ఆలయ ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శనభాగం కల్పించారు. అనంతరం వేద ఆశీర్వాదం పవిత్ర తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా నంద్యాలకు చెందిన ఫారెస్ట్ రేంజర్ ఈశ్వరయ్య, మహేశ్వరమ్మలు, గో సంరక్షణ పథకానికి గాను రూ 69200లు విరాళంగా అందించారు. వీరిని సైతం ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

## నూతన ఎస్సైని సన్మానించిన జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్



**ఓజిలి, మేజర్ న్యూస్** నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుర్రా శ్రీకాంత్ ను ఆదివారం ఓజిలి పోలీస్ స్టేషన్లో ఓజిలి రాచపాళెం జనసేన పార్టీ ఓజిలి మండల ఉపాధ్యక్షులు ఉప్పుటూరు పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలుతెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరారు.మండలంలో శాంతి భద్రతలను కాపాడుటకు మావంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు!

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని కోనేటి వద్ద వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆదివారం నుండి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి అర్చకులు ఉదయం 09.00 గంటల నుండి 12.00 గంటల వరకు యాగశాల నందు పుణ్యహవచనం వాస్తు హెూమము ఆకల్మష హెూమము పవిత్ర ప్రతిష్ట కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు అదేవిధంగా సాయంత్రం 07.00 గంటల నుండి 09.00 గంటల వరకు యాగశాల నందు విశేష హెూమములు పవిత్రాదివాసములు ప్రధాన కలశారాధనములు ప్రధాన హెూమములు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి అర్చకులు శ్రీనివాస స్వామి లక్ష్మీకాంత్ స్వామిఆలయ ఉద్యోగి చెంగప్ప సెక్యూరిటీ శ్రీకాంత్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# దేశాన్ని మార్చే శక్తి యువతకు ఉంది..

**యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి..**
**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** యువత రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపడం సుఖ పరిణామమని దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే శక్తి యువతకు ఉందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం కన్సిల్వే 2.0 బిజినెస్ ఆర్గనైజేషన్ మీట్ ఘనంగా జరిగింది. ఇందులో 1000 కి పైగా బిజినెస్ సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి వారి బిజినెస్ ప్రమోషన్లను ఇతర బిజినెస్ కంపెనీలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ వెయ్యికి పైగా బిజినెస్ సంస్థలను ఒకచోట చేర్చి వారి బిజినెస్ ఐడియాలజీలను ఇతర కంపెనీలతో పంచుకునే విధంగా చేసిన బి ఎన్ ఐ సంస్థకు అభినందనలు తెలియజేశారు. నేటి సమాజంలో యువకులు ఉద్యోగాలు కోసం చూడకుండా చిన్న పెద్ద అని తేడా లేకుండా వ్యాపార సంస్థలను ప్రారంభించడం అభినంద నీయమన్నారు. అదే ఉత్సాహంతో యువకులు రాజకీయాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపా రాలు ప్రారంభించి సంపాదనే ధ్యేయంగా కాకుండా సమాజ సేవ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఐ చైర్మన్ మనీ సందీప్, వైస్ చైర్మన్ దుర్గాప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్లు వంశీ, స్వాతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంతోష్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

### శ్రీ బాల దండాయుదపాణి స్వామి వారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి

తిరుపతి రూరల్ తనపల్లి పద్మగిరి కొండపై వెలసిన శ్రీ బాల దండాయుద పాణి స్వామిని కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఆలయ అర్చకులు తుడా చైర్మన్ కు ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లను చేశారు. తుడా చైర్మన్ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కలిసి తుడా చైర్మన్ కి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించగా, అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు సందీప్ రెడ్డి, బాలసుబ్రమణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం, నాగార్జున తనపల్లి, కుంట్రపాకం గ్రామల నాయకులు పాల్గొన్నారు.

# కూచివాడ గ్రామంలో శ్రీ వేమలమ్మ ఆలయంలో పొంగళ్లు

**నాయుడుపేట,మేజర్ న్యూస్** కూచివాడ గ్రామంలోని శ్రీ వేమాలమ్మ తల్లి ఆలయంలో గ్రామస్థులంతా కలిసి సామూహిక పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. వేమాలమ్మతల్లి కటాక్షం కోసం గ్రామస్థులంతా ప్రార్థనలు చేశారు. పూజలు ముగిసిన తర్వాత ప్రసాదం వితరణ జరిగింది. వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి అమ్మవారిని మరింత సుందరంగా ముస్తాబు చేశారు. ఈ అలంకరణ భక్తుల విశేషంగా ఆకట్టుకుంది. నాయుడుపేట మండల పరిధిలోని కూచివాడ గ్రామంలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీ వేమలమ్మ తల్లి ఆలయంలో గ్రామస్తులంతా కలిసి సామూహిక పొంగళ్ళు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు కూచివాడ గ్రామస్తులు, చెన్నై వాస్తవ్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లెప్రజలు అందరూ ఒకేచోట



కలసి భక్తి శ్రద్ధలతో పొంగళ్ళు తయారు చేశారు. కొత్త బియ్యం, బెల్లం, పాలు, నెయ్యి వంటి పదార్థాలతో రుచికరమైన పొంగళ్ళు వండి అమ్మవారికి నైవేద్యంగా పెట్టారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేమలమ్మ తల్లి కటాక్షం కోసం గ్రామస్తులంతా ప్రార్థనలు చేశారు. పూజలు ముగిసిన తర్వాత ప్రసాదం వితరణ జరిగింది. గ్రామంలో సందడి, సంతోషం నిండిపోయాయి. వేడుక సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణం కనిపించింది. ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా జరుపుకున్నారు. వేమలమ్మ ఆలయంలో గ్రామస్తులంతా సామూహిక పొంగళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆడికృత్తిక సందర్భంగా పేట బ్రదర్స్ ప్రసాదాలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో జనసేన పార్టీ నాయకులు ఆడి కృత్తిక సందర్భంగా ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మరో నాలుగు రోజుల్లో విడుదలవుతున్న హరిహర వీరమల్లు సినిమా గొప్ప విజయం సాధించాలని సుబ్రహ్మణ్య స్వామిని ప్రార్థిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, మనీ, నవీన్, ప్రదీప్ కుమార్, చందు, సాయి, దినేష్, రమేష్ బాబు, లోకేష్, రాజా, ధ్రువ కుమార్, ముని చంద్ర, మురగ, ముని పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం నాటకం అద్భుతం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాసా ఆడిటోరియంలో ప్రదర్శించిన బుద్ధునితో నాప్రయాణం నాటకం అద్భుతం అనిర్వచనీయం అని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్‌కృష్ణ శ్లాఘించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టార్ కృష్ణ మాట్లాడుతూ బుద్ధునితో నా ప్రయాణం నాటకంలో నటించిన కళాకారులు తమ తమ అభినయంలో జీవించారని స్టార్ కృష్ణ కితాబు ఇచ్చారు. మనిషి మంచి మార్గంలో నడవ డానికి మతం సహాయ పడాలని, అయితే బౌద్ధం మతం కాదని మంచి మనుషుల జీవన విధానం అని ఆయన కొనియాడారు. అందుకే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అన్ని మతాలు వారు తాయిలాలు ప్రకటించి ఆహ్వానించినప్పటికీ ఆయన బౌద్ధాన్ని మాత్రమే స్వీకరించారని తెలిపారు. అంబేద్కర్ భవన్ చైర్మన్ డాక్టర్ పరమశివన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా రత్నం, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సి. హెచ్. అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ రావు, బి.సి.సంఘర్షణ సమితి దక్షిణాది రాష్ట్రాల కో ఆర్డినేటర్ ఆల్మెన్ రాజు, బంతేజీ, ఆర్.పి. ఐ.నాయకులు అంజయ్య, సి.పి.ఎం.నాయకులు కందారపు మురళి, డాక్టర్ ధనాశేఖర్, మురళి, గాలి రవి పాల్గొన్నారు.



## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీచైతన్య స్కూల్‌లో స్కూల్ విద్యార్థులకు ఎన్నికలు పాఠశాల అధ్యాపకులు. ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ దేశభవిష్యత్తు నాలుగు గోడలుమధ్య నిర్మితమై ఉంటుందని విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని తమ లక్ష్యాలను పూర్తి చేసే వరకు తగిన క్రమశిక్షణ, కఠోర శ్రమ అలవర్చుకున్నట్లయితే తమ లక్ష్యాలను ఈజీగా నెరవేర్చు కోగలుగుతారని, తద్వారా దేశ భవిష్యత్తుకు న్యాయ నిర్ణీతలుగా, పునాదిగా ఉంటారని, రోడ్డు ప్రమాదాలు పట్ల అవగాహన, మారకద్రవ్యాలు నివారణకు తీసుకోవలసి నటువంటి జాగ్రత్తలపై అవగాహన ఏర్పరచడం జరిగింది.



## పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం


**నగరి, మేజర్‌న్యూస్:** నగరిరూరల్ మండలం నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమునకు త్రిసభ్య కమిటీ (పిఏసిఎస్) పాలకవర్గ సభ్యులుగా నియమించ బడిన వారికి ప్రమాణస్వీకారం నగరి నియోజకవర్గ శాసనసభ్యుడు గాలి భానుప్రకాష్ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో ఆదివారం8 మంది సర్టిఫికెట్లు పరిశీలించినట్లు డైట్‌ప్రిన్సిపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు. మాట్లాడుతూ 91గవర్నమెంట్ కళాశాల, 103 మంది ప్రైవేట్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంది ఇందులో భాగంగా ఆదివారం 8మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ పరిశీలించారు, దీనిలో కార్వేటినగరం డైట్ 2 అదేవిధంగా ప్రైవేట్ కళాశాలకు6 సర్టిఫికెట్ పరిశీలించి అలాట్మెంట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దామోదర్ రావు, అధ్యాపకులు నాగరాజు నాయక్ దశరథుడు మునికృష్ణ సూపర్డెంట్ కృపావతి, శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం: ఎస్వీఎస్ రెడ్డి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టు అక్రమమని వైయస్సార్సీపి ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సుబ్రహ్మణ్యం రెడ్డి ఖండించారు. మద్యం కేసుతో సంబంధంలేని ఎంపీ అరెస్టు అక్రమమని,కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు.ప్రజలకు మంచి చేయాలని రాజకీయాలలోకి వచ్చిన మిథున్ రెడ్డి,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అణగదొక్కాలని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మద్యం కేసులో ఇరికించి అరెస్టు చేయడం దారుణమన్నారు. వైయస్సార్సీపి ముఖ్య నేతలను ఉద్దేశ్య పూర్వకంగా రకరకాల అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి శారీరకంగా, మానసికంగా వేధించి మనోధైర్యం కోల్పోయేలా కక్షపూరిత రాజకీయాలు చేయడం హేయమైన చర్య అన్నారు. కడిగిన ముత్యంలా మిథున్ రెడ్డి త్వరలో బయటకు వస్తారన్నారు.

## దేశమ్మ తల్లి దేవాలయంలో ఆడి ఉత్సవం ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి వంటి టిఆర్ కండ్రిగలో వెలసివున్న నేత్ర ప్రధాయని దేశమ్మ దేవాలయంలో ఆడి ఉత్సవము ప్రారంభమైనది. ఆగస్టు 9వతేదీ శనివారం ముగియనున్నది. ఆడి నెల ఉత్సవము ప్రతి మంగళవారము యందు అమ్మవారికి అత్యంత వైభవంగా అలంకరణ చేయబడును 22 7 2025 మొదటి మంగళవారము మూల విరాట్ అమ్మవారికి పసుపు అలంకరణ, ఉత్సవ మూర్తి అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ, 29 7 2025 రెండవ మంగళవారము మూలవిరాట్ అమ్మవారికి విభూది అలంకరణ, ఉత్సవమూర్తి అమ్మవారికి అర్ధనారీశ్వరి, 05.08 2025 మూడవ మంగళవారము మూలవిరాట్ అమ్మవారికి చందన అలంకరణ ఉత్సవమూర్తి అమ్మవారికి ధనలక్ష్మి దేవి , 12 08 2025 నాలుగవ మంగళ వారం మూల విరాట్ అమ్మవారికి కుంకుమ అలంకరణ ఉత్సవ మూర్తి అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంహరణ చేయ బడునని తెలిపారు.



## ఎస్‌వి వైద్య కళాశాలలో చర్మవ్యాధులపై సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్‌వి, వైద్య కళాశాల, రుయా ఆసుపత్రిలో ఆదివారం అదనపు వైద్య విద్య సంచాలకులు డాక్టర్ జి.రవిప్రభు ఆధ్వర్యంలో, ఇండియన్ డెర్మటాలజీ వెనిరియాలజి అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్‌వి వైద్య కళాశాల, డెర్మటాలజీ విభాగాధిపతి డా.శ్రీనివాసులు, నేతృత్వంలో చర్మవ్యాధి సంబంధ శస్త్రచికిత్సల సదస్సు, కళాశాల ఆవరణలో, భువన విజయం ఆడిటోరియంలో జరిగినది.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ కాలేజీల పీజీ వైద్యవిద్యార్థులు, వైద్య అధ్యాపకులు, ప్రాక్టీషనర్లు 200మంది పాల్గొన్నారు. చర్మ సంబంధిత శస్త్ర చికిత్సలలో వచ్చిన నూతన విధానాలను పీజీ వైద్య విద్యార్థులకు వివ రించారు. దీనివలన ప్రభుత్వ వైద్యశాలలో చర్మ వ్యాధులకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు కలిగితే ఇలాంటి కార్యక్రమాల వలన వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు, పేదరోగులకు, చర్మవ్యాధికి సంబంధించి మెరుగైన వైద్యం అందించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. జి.రవిప్రభు సూపరింటెండెంట్ డా.జె రాధ, వైస్ ప్రిన్సిపల్ డా.డిఎస్‌యన్.మూర్తి వివిధ కళాశాలల ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, పీజీలు పాల్గొన్నారు. డా.యుగంధర్, మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా వ్యవహ రించారు. డా.శ్రీదేవీ, ప్రొఫెసర్డా ఉష, అసోసియేట్ ప్రొఫెసర్ డా.భానుప్రకాష్, డా.శ్రీలక్ష్మి, డా.రూహీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.



## జి.ఓ36 ప్రకారం వేతనాలు పెంచాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు జిఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని, ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎనిమిదవ రోజున ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, 17 రోజులు సమ్మె కాలపు ఒప్పందాలకు జి.ఓ.లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు, తమ సమస్యల పరిష్కారం కొరకు సమ్మె లోనికి వెళ్లినా అదే బాటలో పారిశుధ్య కార్మికుల సమ్మెబాట పట్టి నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడ లేదని విమర్శించారు. పట్టణాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని, కార్మికుల సహనాన్ని పరీక్షించ వద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి దారా కోటేశ్వరరావు, మున్సిపల్ సంఘం అధ్యక్షులు భూలోకం రమేష్, పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి రమణయ్య, భూలోకం మురళి, యన్.వెంకటరమణయ్య, కె.పోలయ్య, కె.పద్మమ్మ, ఓ.వరలక్ష్మి. డి.మణెమ్మ పాల్గొన్నారు.



## పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం చేడిమాల గ్రామానికి చెందిన బండి వరలక్ష్మి అనే పేద విద్యార్థినిపై చదువులనిమిత్తం రాజనేని రామానాయుడు చారిటబుల్‌ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులు నాయుడు, కో ఫౌండర్ శిరీష దాతృత్వంతో 50వేల రూపాయలను ట్రస్టు అధ్యక్షులు రాజనేని పిచ్చయ్య నాయుడు చేతుల మీదుగా అందజేశారు. వరలక్ష్మి తిక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం పొందగా, పైచదువులు చదివించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో నిస్వార్థంతో ఎన్నో ఏళ్లుగా ఎల్లవేళలా ఎంతో మంది నిరుపేదలకు విద్యా,వైద్యం అందిస్తున్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ను విద్యార్థిని తండ్రి బండి హరి సంప్రదించారు. వెంటనే స్పందించిన ట్రస్టు నిర్వాహకులు బాలిక చదువుకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, దాసినేని శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.



## మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్ ఖండిస్తున్నాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని వైఎస్‌ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ మిథున్ రెడ్డి ఆధారాలతో చేసినది కాదని ఒకరి ఇచ్చిన వాంగ్మూలంతో అరెస్టు చేయడం ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ప్రజల గొంతును నొక్కేందుకే కూటమి ప్రభుత్వంలో అన్యాయాలకు అక్రమాలకు నిదర్శనమని తెలియజేశారు. పార్లమెంటులో ప్రజల పక్షాన పోరాడుతున్న వ్యక్తిని కోటమి ప్రభుత్వం కక్షపూరితంగా మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని, ముఖ్యమంత్రి, మంత్రులు పరిపాలన మీద దృష్టి పెట్టకుండా తమ స్వార్థం కోసం వైఎస్‌ఆర్సిపి నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చిన నారా లోకేష్ పక్షాన ప్రశ్నిస్తే అరెస్టు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో వైఎస్‌ఆర్సిపి కక్షపూరితంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో లేట్ బుక్ పాలను నడుస్తుందా.? లేక కూటమిపాలన నడుస్తుందని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి అరెస్ట్ తో రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనపై పెట్టిన దృష్టి అభివృద్ధి మీద పెట్ట లేదని, మీ అరెస్టులకి వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు నాయకులు బెదిరి పోతారని అనుకోవడం భావ్యంకాదన్నారు. ప్రజలగొంతును నిశ్శబ్దం చేసేందుకు ప్రభుత్వంగానే మిధున రెడ్డిని అరెస్టు చేశారన్నారు. ప్రజల పక్షాన పోరాడితే రాజకీయ కుట్రకోణంలో కూటమి ప్రభుత్వంలో అరెస్టు చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా ఉన్న నాయకులను ఇబ్బందులకు గురించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కూటమి పాలనలో చేస్తున్న చేస్తున్న అక్రమాలలో భాగంగాప్రశ్నించేందుకు ప్రయత్నించిన చెవిరెడ్డి అరెస్టు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.



## ప్రజల వద్దకు వెళ్లండి మీ భాగోతం తెలుస్తుంది : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేసే సమయంలో వైసిపి నాయకులు ప్రజల వద్దకు వెళితే మీ బాగోతం బయటపడుతుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ విమర్శించారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు గతం మరచి ఆరోపణలు చేస్తు



న్నట్లు ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో దోచుకు తినడమే లక్ష్యంగా ఉండి ఇపుడు శ్రీరంగ నీతులు చెపుతున్నట్లుందన్నారు. నాటి పాపాలకు ఒక్కొక్కరు అనుభవిస్తున్నారని మిగి లిన వాళ్లకు అదే పరిస్థితి తప్పదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నరన్నారు. గూడూరు పట్టణంలో ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణంలో గత ప్రభుత్వ పాపాల కారణంగానే జాప్యం జరుగతున్నట్లు తెలి పారు. పైవంతెన నిర్మాణానికి సంబంధించి ఇప్పటికీ రూ.35.5కోట్లు నిధులు ఉన్నాయని దీనిపై ప్రభుత్వం నుంచి తాజ అంచనాలతో పనులు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. చిల్లకూరు మండలంలోని తిక్కవరం ఉన్నతపాఠశాల విద్యార్థులకు తల్లికి వందనం సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లామని త్వరలో పరిష్కారమవుతుందన్నారు. ఈ సమావేశం లో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, ఎన్ భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు(పట్టణ అధ్యక్షులు) మండలపార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురాజు(గూడూరు రూరల్) దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి(చిల్లకూరు), ఇజ్రాయేల్‌కుమార్, అబ్దుల్‌రహీం, రవీంద్రారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏర్పేడు ఐఐటీ 7వ వార్షికోత్సవాలు... విద్యార్థులకు డిగ్రీలు వంపిణీ

### ఛాన్స్‌లర్ కాగ్నిజెంట్ లక్ష్మీనారాయణన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి తన 7వ స్నాతకోత్సవాలు నిర్వ హించింది. ఆదివారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడులో తన శాశ్వత క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం సహ వ్యవస్థాప కుడు, కాగ్నిజెంట్ ఛాన్సలర్ లక్ష్మీ నారాయణన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జెఎస్‌డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఐటి తిరుపతి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్‌పర్సన్ శ్రీ సజ్జన్ జిందాల్ అధ్యక్షత వహించారు. మొత్తం 212 బీటెక్ డిగ్రీలు, 91 ఎంటెక్ డిగ్రీలు, 53 ఎంఎస్‌సి డిగ్రీలు, 16 ఎంపీపీ డిగ్రీలు, 13 ఎమ్మెస్ (పరిశోధన) డిగ్రీలు, 28 పీహెచ్డీ డిగ్రీలు, 1 ఎంటెక్ . పీహెచ్డీ డ్యూయల్ డిగ్రీ, 1 ఎమ్మెస్ పరిశోధన పీహెచ్డీ డ్యూయల్ డిగ్రీ, 1 డిప్లొమా 01 సర్టిఫి కేట్ ఆఫ్ ఫౌండేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ సైన్సెస్‌ను ఈ స్నాతకోత్స వంలో సంస్థ నుండి ప్రదానం చేస్తారు. 7వ స్నాతకోత్సవంలో 18 మంది విద్యార్థులు పతకాలు బహుమతులను పొందారు. అసాధారణ విద్యార్థులు కృషి విజయాలను గుర్తించి, ప్రదానం చేశారు. 2025 బి.టెక్ గ్రాడ్యుయేట్లందులో అత్యుత్తమ విద్యా పనితీరుకు అరవింద్ శ్రీనివాసన్‌కు రాష్ట్రపతి బంగారు పతకం లభించింది. 2025 బి.టెక్ గ్రాడ్యుయేట్లందరులో పాఠ్యాంశాలు పాఠ్యేతర కార్యకలాపాలలో అన్ని విధాలుగా రాణించినందుకు మేఘవర్షిణికి గవర్నర్ బహుమతి









లభించింది. యుజి. పిజి కార్యక్రమాలలో అగ్రస్థా నంలో నిలిచిన వారికి బహుమతులు కూడా ప్రదానం చేశారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిన్ సత్య నారాయణ ఐఐటితిరుపతి అభివృద్ధిని వివరించారు. గత సంవత్సరాలలో. శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి గత సంవత్సరాలుగా ఇన్స్టిట్యూట్ తీసుకున్న ప్రయత్నాల గురించి ఆయన ప్రస్తావించారు. గత సంవత్సరాలుగా అధ్యాపకులు నిర్వహిం చిన విద్యా కార్య కలాపాలు పరిశోధన పనులపై కూడా ఆయన నొక్కి చెప్పారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలు నుండి స్వయంగా వచ్చి ఈవెంట్‌ను విజయవంతం చేసినందుకు పట్టభద్రులను అభినందిం చారు. కృతజ్ఞతలు తెలిపారు. జెఎస్‌డబ్ల్యు గ్రూప్‌ఛైర్మన్ సజ్జన్ జిందాల్, గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు, అధ్యాపకులు ఇన్స్టిట్యూట్ సిబ్బంది కృషిని అభినందించారు. టెక్నాలజీ సైన్స్ రంగంలో భారత ప్రభుత్వం చేపట్టిన కీలక కార్యక్రమాలపై ఆయన దృష్టి సారించారు. వికసిత్ భారత్ – భారతదేశాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చే దార్శనికతకు ఆర్థిక సామాజిక అభివృద్ధికి చాలా సమగ్రమైన విధానం అవసరమన్నారు. గ్రాడ్యుయేట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సహవ్యవస్థాపకుడు విశ్వవిద్యా లయం ఛాన్సలర్ లక్ష్మీ నారాయణన్, గ్రాడ్యుయేట్లకు మీరు ప్రత్యేక మైనవారుముఖ్య మైనవారు భిన్నమైనవారని గుర్తుంచుకోవాలని తెలి యజేశారు. నైపుణ్యం కలిగిన కష్టపడి పనిచేసే వడ్రంగి అయిన ఓలే కిర్క్ క్రిస్టియన్సెన్ వంటి కథలను ఆయన చాలా ఉదాహరణలుగా ఇచ్చారు. బిఒజి ఛైర్మన్ స్నాతకోత్సవాన్ని ముగించినట్లు ప్రకటించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమ వారం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా కోదండరామస్వామి పవిత్రోత్సవాలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామి వారి ఆలయంలో ఆదివారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రత కు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామ సమేత లక్ష్మణ స్వామివారి ఉత్సవ మూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం తదితర కార్యక్రమాలు చేపడతారు. తిరుపతికి చెందిన శ్రీ పురుషోత్తం ఆలయ ఉత్సవమూర్తులకు 4 ముత్యాల కిరీటాలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ ప్రతిభా పురస్కారాలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరచి అత్యుత్తమ మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం" తిరుపతి జిల్లా అధ్యక్షుడు దిండుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివశక్తి కల్యాణ మండపంలో సుమారు 100 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్, మెమొంటోలతో పాటు బహుమతులు ఇవ్వడం జరిగింది. పైకార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి కెఇ. ప్రభాకర్,మాజీ డిజీపి ఈడే అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు చలపాటి వెంకటేశ్వర్లు, జిల్లా గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్,మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి శైలజా గౌడ్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు.వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు పై చదువులు చదివి ఉన్నతమైన స్థానాల్లోకి వెళ్లాలని,తద్వారా కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిమలూరి శ్రీరాములు,జిల్లా ఉపాధ్యక్షుడు అరగొండ నరసింహులు గౌడ్, మద్దిలేటి కృష్ణమూర్తి గారు,కంభం లోకనాధం తదితరులు పాల్గొన్నారు.



## సీఎంవి కక్షపూరిత రాజకీయాలు.. లిక్కర్ స్కాం పేరుతో అక్రమ అరెస్ట్‌లు

**ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ అన్యాయం**

**మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం**

**కక్షపూరిత రాజకీయాలు ఎల్లకాలం సాగవు**

**కూటమి అరాచకాలపై కామిరెడ్డి ఆగ్రహం**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీయం చంద్రబాబు కపాలన సాగిస్తూ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టుచేయడంపై కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ అనేది పట్టి అభూతకల్పనని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బలహీనపరిచి నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్ వైఎస్సార్సీపీ నేత లపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్రెడ్డి ఎంతో సౌమ్యుడని, వైఎస్ జగన్మోహన్రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆయన్ని అరెస్ట్ చేస్తే జగన్ ను దెబ్బతీయొచ్చు నన్న దురాలోచనతో అక్రమంగా అరెస్ట్ చేశారని మండి పడ్డారు. ఇప్పటి వరకు మద్యం అక్రమ కేసులో అరెస్ట్ చేసిన తమ పార్టీ నేతలపై ఎలాంటి ఆధారాలూ లేవన్నారు. అయినా వారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టడం కూటమి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ఇవన్నీ మంత్రి లోకేశ్ డైరెక్షన్లో జరుగుతున్న అక్రమ అరెస్ట్‌లని అన్నారు. జగనన్న పర్యటనలపై ఎన్ని ఆంక్షలు విధించినా.. ప్రజా ప్రభంజనాన్ని కూటమి సర్కారు ఆపలేక పోతోందని పేర్కొన్నారు. అందుకే కుట్రపూరితంగా బలహీనపర్చాలని చూస్తోందని విమర్శిం చారు. కూటమిపై ప్రజా తిరుగుబాటు మొదలవుతుందని హెచ్చ రించారు. అక్రమ అరెస్టులకు తమ పార్టీ నేతలెవరూ భయపడరని స్పష్టం చేశారు. అరెస్టయిన నేతలందరూ కడిగిన ముత్యాల్లా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# అయ్యోర్ల అలక్ష్యం ప్రభుత్వానికి చెడ్డపేరు..!

## వెలుగు చూస్తున్న నిజాలు... విద్యార్థుల అగచాట్లు

**గూడూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసిన తల్లికి వందనం పథకం కొందరు అయ్యోర్ల నిర్లక్ష్యంతో విద్యార్థులకు అగచాట్లు... ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చేశాయి. ముఖ్యంగా ముందు నుంచి ప్రభుత్వం తల్లికి వందనం అమలు కోసం విద్యార్థులకు సంబంధించి ఇపి(ఎన్‌టైటిల్‌మెంట్‌ప్రొఫైల్), జిపి (జనరల్ ప్రొఫైల్), ఎఫ్‌పి (ఫెసిలిటేట్ ప్రొఫైల్) చేయాలని ఉపాధ్యాయులకు ఉత్తర్వులు ఇచ్చింది. ముఖ్యంగా విద్యార్థి ఆధార్‌తో పాటు తల్లికి సంబంధించిన ఆధార్, బ్యాంకు ఖాతా నంబర్‌ను ఫోన్ నంబర్ లింక్ అయిన ఆధార్‌ను నమోదు చేయాల్సి ఉంటుంది. కాని చాల చోట్ల తరగతి ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుని అపార్( ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)లో నమోదు చేయాల్సి ఉంటుంది. అపార్‌ను గతేడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పాఠశాల స్థాయిలో సమగ్రంగా అమలు చేయాలని ఆదేశించాయి. దీంతోపాటు ప్రతి విద్యార్థికి పెన్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్)ను కేటాయించారు. చాలా చోట్ల సక్రమంగా జరిగినా కొన్ని చోట్ల అయ్యోర్ల నిర్లక్ష్యం కారణంగా ఆధార్ నమోదులో అవకతవకలు




పాల్పడ్డారు. ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన తల్లికి వందనం కార్యక్రమాన్ని పెన్ నంబర్ ఆధారంగా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ విధానంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గతనెల 12న ముఖ్యమంత్రి అమలు చేశారు. రాష్ట్రంలో తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తిక్కవరం ఉన్నత పాఠశాలలో 302 మంది విద్యార్థులకు సంబంధించి వివరాలు నమోదులో ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెల్సింది. విద్యార్థుల వివరాలు నమోదు సమయంలో తల్లి ఆధార్ నంబర్‌ను నమోదు చేయాల్సి ఉండగా నిర్లక్ష్యంగా 12 అంకెల స్థానంలో అన్నీ 9 అంకెలను నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఇదేవిధంగా ప్రకాశం జిల్లా ఒక ప్రభుత్వ పాఠశాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో ఐదు ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు కూడ ఈ విధగానే నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తెల్సింది. దీంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి విద్యార్థికి తల్లి ఖాతా నంబర్‌కు రూ.15వేలు జత చేయగా ఈ ఏడు పాఠశాలల్లో విద్యార్థులకు తల్లికి వందనం నగదు జమ కాలేదు. అయితే ప్రభుత్వం మొదటి సారి జమ చేసిన విద్యార్థులకు కాకుండా ఇంకా అర్హులు ఉన్న పక్షంలో అంటూ రెండవ సారి కూడ మంజూరు చేసింది. రెండవ దపా మంజూరు చేసిన సమయంలో కూడ ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తల్లికి వందనం పడక పోవడంతో చర్చనీయాంశంగా మారింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడం విశేషం, దీనికితోడు ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తమ నాయకులు కార్యకర్తలను ప్రజల వద్దకు వెళ్లి 'సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు, నాయకులు గ్రామలకు వెళ్లిన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలులో జరిగిన అవకతవకలు వెలుగు చూసాయి. తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం గూడూరు నియోజకవర్గ పరిధిలోనిది కావడంతో శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని దీనిపై సమగ్ర వివరాలు తీసుకున్నారు. ఆ పాఠశాల నుంచి తీసుకున్న సమాచారంతో జిల్లా కలెక్టర్‌కు వివరించి తల్లికి వందనం పథకం రాక పోవడంతో విద్యార్థుల అవస్థలను వివరించారు. ఇప్పటికే ఆపాఠశాలలో పలువురు విద్యార్థులు ఇతర పాఠశాలలకు వెళ్లేందుకు బదిలీ ధృవీకరణ పత్రాలు కావాలంటున్నట్లు పేర్కొన్నారు. దీంతో విషయం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశం కావడంతో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు దృష్టి సారించినట్లు తెల్సింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థి-తల్లి ఆధార్ నమోదులో చేసిన అవకతవకలు వెలుగు చూసినట్లు తెల్సింది. ప్రస్తుతం విద్యార్థి-తల్లి ఆధార్ నమోదు చేసిన వివరాలు అప్‌డేట్ చేసిన తర్వాత తల్లికి వందనం అర్హుల జాబితాలోకి పేర్లు వచ్చినా ఇప్పటికే రెండు సార్లు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం మరోసారి నిధులు విడుదల చేయాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ప్రభుత్వం దీనిపై చొరవ తీసుకుని మరోసారి తల్లికి వందనం నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పథకంలో అమలులో నిర్లక్ష్యం... అవకతవకలకు పాల్పడిన ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మాగోడు మీకు కనబడదా..?

(మొదటిపేజీ తరువాయి)

వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు వసతి గృహాలకు రావాలంటే భయపడి పోతున్నారు. విద్యార్థుల పాలిట వసతి గృహాలు శాపంగా మారుతున్నాయి. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో(బిసి) వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో వసతి గృహముల మొత్తం 65 ఉండేవి ప్రస్తుతం 62 వరకు కలవు 3హాస్టల్స్‌ను మూసేసి వున్నారు, అందులో 41బాలురు, 21 బాలికల వసతి గృహములు కలవు. ఇందులో కొన్ని వసతి గృహములు ప్రభుత్వ భవనాలలో ఉండగా, మరికొన్ని వసతి గృహములు అద్దె భవనములో కొనసాగుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరమునకు 3వ తరగతి నుంచి 10 వరకు సుమారు 5 వేలు నుంచి 6 వేలు మంది వసతి పొందుచు న్నారు. ఇక సాంఘిక సంక్షేమ శాఖ విషయంకు వస్తే తిరుపతి జిల్లాలో సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహముల విషయానికొస్తే వాస్తవంగా హాస్టల్‌లో వసతి పొందుతున్న విద్యార్థిని, విద్యార్థు లకు భోజనంతో పాటు బ్లాంకెట్,కార్పెట్ పాటు అదనంగా, ఐదు సంవత్సరాలకు ఒకసారి బాలురు, బాలికలకు ప్లేట్ గ్లాస్, ట్రంక్ బాక్సును ప్రభుత్వం అందజేస్తుంది. బిసి వసతి గృహాల్లో 25 వార్డెన్ స్థానాలు ఖాళీలు ఉన్నాయి తిరుపతి జిల్లాలో 65 పైగా ప్రభుత్వ వసతి గృహాలు పేద విద్యార్థుల చదువుల కోసం నిర్వహిస్తుండగా, వీటిలో జిల్లాలోని 38 బీసీ వసతి గృహాల్లో 25 చోట్ల వార్డెన్లు లేరంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇన్ ఛార్జి వార్డెన్లతోనే వీటిని నెట్టుకొస్తున్నారు. వాస్తవంగా ఒకప్పుడు జిల్లాలో బిసి హాస్టల్స్ 65 వరకు ఉండేవి, అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 62 కి పడిపోయింది. అంటే దాదాపు 3 మూతపడ్డాయి. సూళ్లూరుపేట బాయ్స్ హాస్టల్ దామలచెరువు బాయ్స్ హాస్టల్,చిన్న గొట్టిగల్లు బాయ్స్ హాస్టల్ వీటిని మూత వేసేందుకు కారణం లేకపోలేదు. సాధారణంగా ఒక్కో హాస్టల్లో 100మంది వరకు విద్యార్థులు ఉండాలి. అయితే వీటిలో 50 వరకు మాత్రమే ఉన్నారంటూ గతంలో వీటిని మూతవేశారు. ఇక కొన్ని చోట్ల సరిపడా విద్యార్థులు లేకపోవడం, ఉన్నా అరకొర వసతుల మూలంగా వసతి గృహాలు మూతపడ్డాయి. ఇక హాస్టళ్లకు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో చుట్టు కంపచెట్లు, మురికి కూపంతో అధ్వానంగా దర్శనమిస్తు న్నాయి. తిరుపతి జిల్లాలో కూడ పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. ఇరుకుగదుల్లోనే నిర్వహణ జరుగుతుంది జిల్లాలోని వసతి గృహాల్లో అధిక శాతం ఇరుకు గదుల్లోనే నిర్వహిస్తున్నారు. ఇందులో వంటగది, ప్రిన్సిపల్ రూమ్, స్టాఫ్రూమ్, స్టోర్ రూములకు నాలుగు గదులు ఉపయోగిస్తున్నారు. మిగిలిన నాలుగు చిన్న చిన్న గదులు మాత్రమే ఉంటున్నాయి. ఆ గదుల్లో 6 నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులకు సంబంధించి పుస్త కాలు, పెట్టెలు కూడా ఆ గదుల్లోనే ఉంచుతున్నారు. రాత్రికి తరగతి గదిలోనే నిద్రపోతుంటారు. గదులు ఇరుకుగా ఉండటంతో విద్యార్థులకు పూర్తి అసౌకర్యంగా మారుతున్నాయి. చాలచోట్ల కిటికీలకు ఏర్పాటు చేసిన నెట్లు చిరిగిపోగా, దోమలతో సహవాసం తప్పడం లేదు. కొన్నిచోట్ల దుప్పట్లు అరకొరగా ఇచ్చారు. గ్లాసులు, ప్లేట్లు ఇవ్వలేదు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. కొన్నింటికీ తలుపులు లేవు. మరుగుదొడ్లలో ట్యాప్లు లేవు. నీరు సరిగా రాక దుర్వాసన వెదజల్లుతోంది. కిటికీలకు తలుపులు లేవు. మెస్ అమర్చక పోవడంతో దోమకాటుతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇక జిల్లాలో వసతి గృహాలు చాల వరకు ప్రభుత్వ గృహాలలోనే నిర్వహిస్తున్న వీటిలో చాల వరకు శిథిలావస్థకు చేరుకున్నాయి. పైకప్పు పెచ్చులూడి ఇబ్బందికరంగా ఉండగా, మరికొన్ని చోట్ల బాత్రూమ్లు సక్రమంగా లేక విద్యార్థులు ఆరుబయటే స్నానం.. అచరించే పరిస్థితులున్నాయి. ఈ విషయంలో కొన్ని చోట్ల అయితే వసతి గృహ విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. ఇక్కడ ఎస్సీ వసతి గృహంలో స్నానపు గదులే లేవు. విద్యార్థులంతా ఆరుబయటే స్నానం చేయాల్సిన దుస్థితి. మరుగుదొడ్ల, కొళాయిలకు ట్యాప్లు లేవు. మోటార్ ఆన్ చేసి డైరెక్టుగా నీరు పట్టు కోవాల్సిన పరిస్థితి. బకెట్లు లేవు. స్నానం చేయ డానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాప్లు బిగిస్తామని చెప్పి నెలలు అవుతున్నా ఇంతవరకు బిగించలేదు. శుభ్రత లోపించి అన్ని గదులూ శిథిలావస్థకు చేరుకున్నాయి. మొత్తంగా గత అయిదేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైన సంక్షేమ హాస్టళ్లు బాగుపడింది లేదని విద్యార్థి సంఘాల ఆరోపణ. ఇక గతంలో హాస్టల్స్ ప్రారంభించిన రోజే వారికి దుప్పట్లు పంపిణీ చేసేవారు. గతనెల 12వ తేదీన హాస్టల్స్‌ను ప్రారంభించినా ఇంతవరకు దుప్పట్ల ఊసేలేదు. సాధారణంగా బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటుంటారు. అయితే వారికి ఇప్పటి వరకు ఎలాంటి దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేయలేదు. విద్యార్థి కప్పుకోవడానికి ఒక దుప్పటి, కింద పరుచుకోవడానికి మరో దుప్పటి చొప్పున రెండు ఇవ్వాల్సి ఉంది. కానీ రెండు దుప్పట్లు ఇవ్వకపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు కింద గారవల్లగా ఉండడంతో రాత్రుల్లో నిద్ర పట్టడంలేదని పలువురు విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఇక చీకటిపడితే దోమల బాధ ఎక్కువవుతోంది. కప్పుకోవడానికి కనీసం దుప్పటి కూడా లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని కన్నీటిపర్యంతమవుతున్నారు. ఇక హాస్టళ్లలో విద్యార్థులు భోజనం చేసేందుకు కొన్ని వసతి గృహాల్లో ప్లేట్లు కూడాసరిగ్గా లేవు. ఎప్పుడో 2008లో అందజేసిన ప్లేట్లు, ట్రంకు పెట్టలనే నేటికి హాస్టళ్లలో విద్యార్థులు వినియోగిస్తున్నారు. ఇక హాస్టళ్ల నిర్వహణలో భాగంగా ఒక్కో విద్యార్థిని, విద్యార్థికి ప్రభుత్వం రూ.1400 ఇస్తుంది. ఇక ఇదే ఇంటర్ విద్యార్థులకు రూ.1600 వరకు వస్తుంది. అయితే ప్రస్తుతం పెరిగిన ధరలతో ఇది ఏ మూలకు సరిపోవడం లేదని చాలచోట్ల వార్డెన్లు వాపోతున్నారు. ఇక వీటికి సంబంధించిన బడ్జెట్ను కూడ ప్రభుత్వం ఐదు, ఆరునెలలకు ఒకసారి అందజేస్తుంది. దీంతో నిర్వహణ భారం మొత్తం వార్డెన్లపై పడుతుంది. దీంతో సొంత ఖర్చులతో హాస్టళ్లను నిర్వహించి బిల్లుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి కలుగుతుంది. ఇక కాస్మోటిక్ చార్జీల పరిస్థితి కూడ అంతంత మాత్రం ఉంది. వాస్తవంగా కాస్మోటిక్ చార్జీల కింద ఒక్కో విద్యార్థికి రూ.125 వరకు ప్రభుత్వం అందజేస్తుంది.గదులు మాత్రమే ఉంటున్నాయి. ఆ గదుల్లో 6నుంచి 10వ తరగతి వరకువిద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థు లకు సంబంధించి పుస్తకాలు, పెట్టెలు కూడా ఆ గదుల్లోనే ఉంచుతున్నారు. రాత్రికి తరగతి గదిలోనే నిద్ర పోతుంటారు. గదులు ఇరుకుగా ఉండటంతో విద్యార్థులకు పూర్తి అసౌకర్యంగా మారుతు న్నాయి.

# ఆనాటి అనుబంధం ఈ నాటికీ మరుపు రానిది

## పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** ఆనాటి అనుబంధం ఈ నాటికీ మరుపు రానిదని దుర్గ సముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1983- 84 బ్యాచ్




10వ తరగతి పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకున్నారు.దుర్గ సముద్రం హైస్కూల్లో 40 సంవత్సరముల ముందు కలిసి చదివినటువంటి విద్యార్థులు ఆదివారం తిరుపతి ఎయిర్ బైపాస్ రామానుజ సర్కిల్ దగ్గర ఉన్నటువంటి నందిని హోటల్లో ఆత్మరు సమావేశం నిర్వహించారు. అప్పటి హెడ్మాస్టర్ మునిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి జగన్నాథం రామమూర్తిగురువులకు పాదపూజ చేసి, ఘనంగా సన్మానించారు.ఆశీర్వాదం తీసుకొన్నారు.మాత మిత్రులను ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏమి చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 40 సంవత్సరాల అనంతరం ఒక తరగతి గదిలో చదువుకున్న మిత్రులందరూ కలుసుకోవటం మధురానుభూతిని కలిగిస్తున్నదని అన్నారు. తమకు విద్యాబుద్ధులు ప్రసాదించిన గురువులను సన్మానించుకునే అదృష్టం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. తమ పాలిట సరస్వతీ నిలయమైన దుర్గ సముద్రం ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిద్దామని తీర్మానించుకున్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం ఒక రోజు నిర్ణయించుకుని అందరూ సమావేశాలని నిర్ణయించుకున్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కారు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొనడంతో ఒకరు తీవ్రంగా గాయ పడిన సంఘటన రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ కు సమీపంలోని పాల్యం గుట్ట వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. జాండ్లవారిపల్లి గ్రామపంచాయతీ దుస్సావాండ్లపల్లెలో జరిగిన విందుకార్యక్రమంలో పాల్గొని స్నేహితుడిని రొంపిచెర్ల క్రాస్ రోడ్లో వదిలి రావాడానికి నలుగురు యువకులు కారులో బయలుదేరారు. రొంపిచెర్ల పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని పాల్యం గుట్ట వద్ద రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో కారు దెబ్బతింది. కారులోని జాశ్వంత్(24) తలకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. గాయపడిన జాశ్వంత్‌ను చికిత్స కోసం 108లో పీలేరు ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# కూటమి కుట్ర పాలన గొప్పలు పేరుకేనా పాలన లేదా..?

- వ్యక్తిగత అరెస్టులతో సుపరిపాలన అందిస్తారా.?
- కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధిని పక్కనపెట్టి విద్య వ్యవస్థలను సర్వ నాశనం చేసి కక్ష పూర్తి రాజకీయాలకు పెద్దపెట్ట వేసిందని, ఇందులో భాగంగానే ఇప్పటివరకు విద్య, వైద్య, ఆరోగ్యశాఖలో ముందడుగు వేయలేక పోయిందని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ ఆరోపించారు. రాష్ట్రంలో పరిపాలన, విద్య సమస్యలను గాడిలో పెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను డబుల్ ఇంజిన్ అభివృద్ధి సాధిస్తానని గొప్పలు చెప్పిన ప్రభుత్వం వ్యక్తిగత అరెస్టులతో పరిపాలనలో విచక్షణ లోపించిందని ఆరోపించారు. మిథున్ రెడ్డి అరెస్టు చేయడంతో ఆదివారం స్పందించిన వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ కుటుంబ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజా పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతున్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. కనీసం జిల్లా స్థాయిలో నాయకత్వాన్ని బలపర్చుకోవడం చేతగాని నారా లోకేష్ బాబు గతంలో మూడోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పైన అనాలోచితంగా ఎయిర్పోర్టు సంఘటనలో కేసు నమోదు చేయించి జైలు పాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం మద్యం కేసు బూచి అడ్డుపెట్టుకొని జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకోవడానికి అవసరమైన శక్తి లేక జిల్లాలో అత్యంత ప్రజాదరణ ఉన్నటువంటి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక అక్రమ నిర్బంధం చేసి మరోసారి తప్పు చేశాడని అన్నారు. ఈ సంఘటనను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలను, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించాలి తప్ప కేవలం వైఎస్ఆర్సిపి నాయకులను ప్రత్యర్థులుగా చేస్తూ కక్షగట్టి మరీ జైలుకు పంపిస్తుండడం దారుణంగా ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో కేసులు న్యాయబద్ధంగా విచారణ జరగాలంటే కేంద్ర సంస్థల ఆధ్వర్యంలో జరిగితేనే నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందన్నారు. దీనికి తగిన మూల్యం నారా లోకేష్ బాబు భవిష్యత్తులో చెల్లించుకోక తప్పదంటే తప్పదని హెచ్చరించారు.

## తేరు వీధి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడి కృత్తిక వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆడికృతిక సందర్భంగా తేరువీధిలో వెలిసిన శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడి కృత్తిక పురస్కరించుకొని అంగరంగ వైభవం అభిషేకాలు, అన్నదానాలు, కలశం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి నెల కీర్తిక ఆనవాయితీగా వస్తుంది ఈ ఆషాడ మాసంలో వచ్చేటువంటి కీర్తికను ఆడి కృత్తిక అని భావిస్తారు ఈ ఆడి కృత్తిక నాడు స్వామి మొక్కలను కావిడి రూపంలో చెల్లించుకుంటారు. ఈ యొక్క ఆడికీర్తిక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఎంతో విశేషమైన రోజుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిపల్లం శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఆడికృతిక





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ కూసురు గ్రామంలో వెలసిన పెరిపల్లం శ్రీ బాలసుబ్రమణ్యస్వామి ఆడికృతిక జాతర సందర్భంగా స్వామి వారిని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముప్పై వేల మంది భక్తులు, కావళ్లు తో,వేలు వేసుకుని, తేరు లాగుకుని, స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ వారు అందరికీ పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఏపీఎస్ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేశారని ,భక్తులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా పోలీస్ వారు గట్టి బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నారు. జాతర విజవంతం కృషి చేసిన అందరికీ గ్రామస్థలు దన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్,ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , డాక్టర్ సురేష్ బాబు ,కుప్పం డీఎస్పీ పార్థసారథి, రూరల్ సిఐ మల్లేష్ యాదవ్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు, ప్రముఖులు,ఆలయ కమిటీ సభ్యులు మణి, కనకరాజు, సుందర్, నాగవేలు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## 10, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు పురస్కారాలు



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** పదవతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరచిన గౌడ విద్యార్థులకు, గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు దిండుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో నేడు, స్థానిక శివశక్తి కల్యాణ మండపంలో సుమారు 100 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్ .మెమొంటో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే ఇ ప్రభాకర్, మాజీ డి జీ పి ఈడే అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు చలపాటి వెంకటేశ్వర్లు, జిల్లా గౌడ సంఘం మాజీ అధ్యక్షులు యార్లపల్లి గోపి గౌడ్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి శైలజా గౌడ్, తదితరులు పాల్గొని ప్రశంగించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ.., విద్యార్థులు పై చదువులు చదివి ఉన్నతమైన స్థానాల్లోకి వెళ్లాలని తద్వారా కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేసారు. కార్యక్రమంలో మహిమలూరి శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు అరగొండ నరసింహులు గౌడ్, మద్దిలేటి కృష్ణమూర్తి, కంభం లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం అందరికీ అందాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రజా స్వామ్యంలో న్యాయం అతి సాధారణ కుటుంబానికి అందాలని సుప్రీమ్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ అడ్వకేట్ వికాస్ సింగ్ అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, న్యాయం విభాగం విసి ఉమ ఆధ్వర్యంలో సవేరి సెమినార్ హాల్లో విద్యార్థులకు న్యాయ విభాగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస్ సింగ్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. న్యాయ వ్యవస్థపై ఉండవలసిన ముఖ్య లక్షణాలు కృషి, పట్టుదల, నిబద్ధత, ఆసక్తిగా చదవడం, లాజికల్ థింకింగ్, పనిచేయడానికి సంశిద్ధత కలిగి వుండాలని వివరించారు. న్యాయ విభాగధిపతి ప్రొఫెసర్ టీ.సీతా కుమారి మాట్లాడుతూ వికాస్ సింగ్ న్యాయవాదిగా సాధించిన విజయాలను గూర్చి వివరించా రు.ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ స్కూల్ అఫ్ సోసియల్ సైన్సస్ డీన్ ప్రొఫెసర్ సి.వాణి న్యాయ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక న్యాయవాదులు, అంబేడ్కర్ గ్లోబల్ లా కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిక్కర్‌స్కామ్‌లో ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిని వదిలిపెట్టం..

**-నరసింహ యాదవ్ హెచ్చరిక**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కామ్ లో ప్రజాధనాన్ని కొల్లగొట్టి లూటీ చేసిన వైసీపీ నాయకులను ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని టిడిపి సీనియర్ నేత, పార్లమెంటు అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత వైసిపి పాలనలో ముఖ్యమంత్రి స్థాయి నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు సైతం లిక్కర్ స్కాంలో భాగస్వాములైన వారందరినీ సిట్ విచారణలో దోషులను తప్పక శిక్షించడం జరుగుతుంది అన్నారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రాజకీయ కక్షతోనే నన్ను దోషిగా చిత్రీకరిస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గతంలో చంద్రబాబు నాయుడుపై ఎటువంటి ఆధారం లేకపోయినా అరెస్టు చేశారన్నారు.తెలుగుదేశం పార్టీకి ఇటువంటి రాజకీయ కక్ష సాధింపులు లేవని, అక్రమ వ్యాపారాలు చేసినవారు సాక్షాలతో రుజువైతే శిక్షింపబడతారన్నారు.చంద్రబాబు నాయుడు ఏడాది పాలన చక్కగా నిర్వర్తించారని తిరుపతి పర్యటన విజయవంతం చేసినందుకు టిడిపి నాయకులను ప్రజలను ఆయన అభినందించారు.ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, మహేష్ యాదవ్,కోనంగి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కుట్ర



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కుట్రలో భాగమేనని వైసిపి మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి అన్నారు. మద్యం కుంభకోణం లో ఎంపీ వెంకట మిథున్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపిస్తూ సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం విధితమే. ఇందుకు నిరసనగా ఆదివారం వైకాపా ఆధ్వర్యంలో స్థానిక వెంకటరమణ భవనం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగభూషణ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటినుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పైన కక్ష సాధింపు చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగానే మద్యం కేసులో అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇకపై ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఇటీవల బంగారు పాల్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన సందర్భంలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో నీరాజనాలు పలికారని రాబోయే కాలంలో వైసిపి మరింత పుంజుకుంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కేసులు బనాయించడం మానుకోవాలని ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ఉపాధ్యక్షుడు, చౌడేపల్లి జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దిన్టి శంకర్ నారాయణ , మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ , రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్, మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, గ్రీవెన్స్ సెల్ జిల్లా కార్యదర్శి పవన్ రాయల్, మండల వైసీపీ కార్యదర్శి నాగరాజా ,మోహన్ రాయల్, వెంకటరమణ, మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన మని నాయుడు



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్న, ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడిపై అసత్య ఆరోపణలు మోపడం, అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేయడం చాలా బాధాకరమైన విషయమని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యగా అభివర్ణిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న దాడిగా ఆయన అభిప్రాయపడ్డారు. నియమాలను, చట్టాలను పక్కన పెట్టి ఇలా నేతలపై కుట్రలు పన్నడం, అరెస్టులు చేయడం చాలా బాధాకరమని ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంపూరితమని నూకతోటి రాజేష్ అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులను నిరసిస్తూ త్వరలో ఉద్యమాలు చేపడతామని, ప్రజలతో కలిసి పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ

### తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న బొజ్జల వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ విజేతకు బొజ్జల బృందమ్మ బహుమతులు పంపిణీ చేశారు. విజేతగా నిలిచిన కొనేపల్లి బహుమతి రూ. 20వేలు. రనర్‌అప్‌గా నిలిచినవి స్పోర్ట్స్‌క్లబ్ శ్రీకాళహస్తి జట్టుకు 15000. బాహుమతి, 3వ, 4వ స్థానాలులో నిలిచిన జట్లకు రూ. 5వేలు బొజ్జల బృందమ్మ అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మేజర్‌పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆదివారం కృతక సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పాపానాయుడు పేటలో చెస్ డే పోటీలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** పాపానాయుడుపేట శ్రీసాయి బ్రిలియంట్ హైస్కూల్‌లో ఇంటర్నేషనల్ చెస్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 80 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను చెస్ గేమ్ కోచస్ టి.రమణా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిఈటి తేజల ఆధ్వర్యంలో జరిగింది. బాలికలు సీనియర్ విభాగంలో చందన, పర్ణిత, ప్రియ, నిఖిత, బాలికల జూనియర్ విభాగంలో జాహ్నవి, నిక్షిత గెలుపొందారు. బాలుర సీనియర్ విభాగంలో లోచన్ తేజ్, యతీష్, బాలురు జూనియర్‌లో సంతోష్, మోహిత్ నందన్ విజేతలుగా నిలిచారు. వారికి స్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ బహుమతులు మెడల్స్‌ను అందజేశారు.

## స్వర్ణముఖి బ్యారేజ్ దిగువ ప్రాంతాలకు జలాలను విడుదల

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ నందు నిల్వ ఉన్న జలాలను రైతుల వ్యవసాయం కొరకు కూటమి నాయకులు సుమారు 50 క్యూసిక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ దిగువ ప్రాంతాలకు నీరు వదలడం వలన 20గ్రామాల వరకు తాగు నీరుకి వ్యవసాయానికి ఎటువంటి కొరత ఉండదన్నారు. నిల్వ ఉన్న నీరుని తెలుగు ప్రాంతాలకు సహకరించినటువంటి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు దశరధరామిరెడ్డి, కోట మండల టిడిపి అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, నీటిసంఘ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు, మరి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బోనాల జాతరలో గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా చిన్నమండెం బోనాల జాతరలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. అక్కడ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నివాసంలో జరుగుతున్న బోనాల జాతరకు తరలి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్ల రామచంద్ర రెడ్డిని కలిసి అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డి నివాసానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, కుమార్ రెడ్డి ,బోయకొండ సుబ్బు, వెంకటరమణ, శంకర్‌రాజు, సురేంద్ర, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక చరిత్ర కలిగింది పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి కుటుంబంది. అలాంటి రాజకీయ కుటుంబం నుంచి రాజకీయ ప్రవేశం చేసిన యువ నాయకులు, పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి తనయుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డిపై బూటకపు లిక్కర్‌స్కాం పేరుతో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇలాంటి అరెస్టులకు పెద్దిరెడ్డి కుటుంబం భయపడదని ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైయస్సార్సీపి సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నూకతోటి రాజేష్ తెలిపారు. ఇలాంటి అక్రమ కేసులు ప్రజాస్వామ్యంలో మంచిది కాదని ఆయన తెలిపారు. దాడులు అరెస్టులు అల్లర్లు సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వ దుశ్చర్యలకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎక్కడా భయపడదని చెప్పారు. మీ పిరికిపంద చర్యలను దీటుగా ఎదుర్కొనేందుకు మా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన అడుగుజాడల్లో పార్టీ శ్రేణులు సైనికుల్లా కూటమి కుట్రలను ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా అభిమానులున్నారని వారందరూ అండగా ఉంటారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై కుట్రలు కుతంత్రాలు మానుకోవాలన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలతో సూపరిపాలన

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు, పల్లమాల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రాలపై మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు వివరించారు. ఆదివారం ఉదయం ఈ గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి సంక్షేమంంపై గ్రామం నందు డోర్ టూ డోర్ ప్రచారం లో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల గురించి ప్రజలకు వివరిస్తూ సూపరిపాలన కరపత్రం అందించారు. పంచాయతీలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకంను కూటమి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదదేశం నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు దొడ్ల శివయ్య (వల్లిపేడు), పార్టీ ప్రధాన కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, యూనిట్ ఇన్‌చార్జ్ మేకల కుమార్‌యాదవ్, నందకుమార్ ఓడూరు సతీష్‌రెడ్డి, బండి మురళి, మంగమ్మ, బిజెపి నాయకులు నాగరాజు, పల్లమాల నాయకులు పల్లమాల అనీల్ కుమార్. పొట్టేళ్ల సురేంద్ర, శిరీషా, నాగరాజు, నిండలి బ్రిజేష్,బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రంలో బాబు కక్ష సాధింపులకు పరాకాష్ట

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ధ్వజం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** లిక్కర్‌స్కాం పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధింపు ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్టు చేయడం రాష్ట్రం లో చంద్రబాబు పాలన కక్ష సాధింపులకు పరాకాష్ట మారిందని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. ఆదివారం పెనుమూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇబ్బంది పెట్టేందుకే ఈ కుటుంబం ప్రభుత్వ ముఖ్య లక్ష్యంగా రాజకీయ దురుద్దేశంతో లేని లిక్కర్స్ స్కాంలను సృష్టించి తప్పుడు విచారణలకు అక్రమంగా అరెస్టు చేయడం బాబు పాలనలో పరాకాష్ట అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పిటిసి దొరస్వామి యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ రెడ్డి, కే.గోవిందరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కంద్రిగ మధుసూదన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మాజీ సైనికుడు గంధపుముని, చిరంజీవి రెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## రూ.50వేలు ఆర్ధిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మిట్టపల్లి పంచాయతీ, వేపూరు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి గోపి అనే వ్యక్తి మేస్త్రి పని చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. రెండు రోజులు క్రితం మేస్త్రి పనిచేస్తూ రెండో అంతస్తు నుండి ప్రమాద వశాత్తు కింద పడిపోవడంతో తీవ్రగాయాలతో ఒక ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని ఆదివారం బలిజ సంఘం నేతలు పరామ ర్శించి బరోసా కల్పించారు. పేద కుటుంబం కావడంతో ఆసుపత్రి లో చికిత్సకు చేయించడానికి ఆర్థిక ఇబ్బందులు రావడంతో కుప్పం బలిజసంఘం ఆధ్వర్యంలో అతని కుటుంబానికి రూ. 50వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షులు గోపీనాథ్, రూరల్ బలిజ సంఘం అధ్యక్షులు వెంకటేష్, చలపతి, అదవిబూదుగూరు కృష్ణ మూర్తి,కుంజేగానూరు వెంకటేష్, బొగ్గుపల్లి శేషగిరి,కంగుంది రాజేంద్ర, మంజునాథ్, శివ రాయల్ పాల్గొన్నారు.



## తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జూపార్క్ రోడ్డులోని ఉదయమా ణిక్యం మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలుగు(టీజీటీ) గెస్ట్ ఫ్యాకల్టీ పోస్ట్‌కు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రేష్మ తెలిపారు. ఈనెల 23వ తేదీలోపు జూపార్క్ రోడ్డు టాటా క్యాన్సర్ ఆస్పత్రికి ఎదురుగా ఉన్న పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏంఏ (తెలుగు), బీఈడీ కలిగి ఉండాలని, మరిన్ని వివరాలకు 9000783185 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం




**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో నారాయణ అధ్యక్షతన జరిగింది. ఆదివారం జరిగిన ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నియోజకవర్గంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరిగింది. ప్రధానంగా మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అందుకోసం ఆగస్టు 7 నుండి ఏఐటియుసి అనుబంధ మునిసిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజనం స్కీం కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తించే విధంగా ప్రభుత్వం అమలుచేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. వీధి వర్తక వ్యాపారులు, ఆటో ట్యాక్సీ కార్మికులు, హమాలీ కార్మికులు ,సివిల్ సప్లై కార్మికులు అందరిని సమీకరించి సంఘాలు పెట్టి చైతన్య పరచాలని తెలిపారు. ఈనెల 27వ తేదీన గూడూరు పట్టణంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్లీనరీ సమావేశం నిర్వహించి నిర్మాణ ఏర్పాట్లు చేసుకుని పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సమావేశం తీర్మానించిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్ , ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్ ,ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాముండేశ్వరి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ , ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ప్రసన్న, పెంచలమ్మ, జరీనా ,యాకుబ్ ,రాఘవులు గోపి పాల్గొన్నారు.

## మృత్యుంజయశ్వర స్వామి ప్రధానార్చకుడు
# రాజశేఖర్ దీక్షితులకు సైవాగమ రత్న అవార్డు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షులకు శైవాగమ రత్న అవార్డు లభించింది. ఈ మేరకు శ్రీ సువర్ణ కర్ణాటక





శైవాగమ మండలి సత్రం బ్లాక్ గవిపురం బెంగళూరు నందు శ్రీ కంఠ శివాచార్య గురుపూజ సందర్భంగా శైవాగములో ఉత్తీర్ణులైన పలు ఆగమికులను సత్కరించింది. ఇందులో భాగంగా రాజశేఖర్ దీక్షితులకు అవార్డును ఇచ్చి సత్కరించారు. రాజశేఖర్ దీక్షితులు గత కొన్ని సంవత్సరాలుగా ఆగమికులుగా పార్యంపర ధర్మాన్ని కొనసాగిస్తున్నారని గుర్తించబడింది. శైవాగమ అవార్డును బెంగళూరు మధుసూదనా ఆనందపురి ఓంకారి హిల్స్ ఆశ్రమం ఉత్తర హళ్లి డాక్టర్ ఎస్ సోమ సుందర దీక్షితులు మండల అధ్యక్షులు వారిచే ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయోచకులు కామికా ఆగం(శైవాగంలో భాగం) పుంగనూరు జమీందారీ ఆస్థానంలో మొదటగా పండితులు కనుకున్నారని ఈ సభలో వెల్లడించారు. ఈ కార్యక్రమం లో పలువులు బెంగళూరుకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# హరోం హరా... షణ్ముఖ స్మరణతో మారు మ్రోగిన విజ్ఞానగిరి

## కావడులతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం



అనుబంధంగా పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆదివారం ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి కావడులతో ఆలయానికి చేరుకుని కావడల సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కావలెను తీసుకువచ్చిన భక్తులు ముందుగా నారద పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. పుష్కరిణి చుట్టూ ఏర్పాటు చేసిన తలనీలాల మండపాలలో తలనీలాలు సమర్పించుకున్నారు. స్నానాల ఆచరించి స్వామివారి దర్శనానికి విజ్ఞానగిరి పైకి ప్రవేశించారు. మధ్యాహ్నం తర్వాత భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకోవడంతో క్యూ





లైన్లు నిండిపోయాయి. భక్తుల హరోం హరా నామస్మరణలతో విజ్ఞానగిరి పులకించింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి ఆలయంలో పరిస్థితిని సమీక్షించారు. వల్లి దేవసేన సమేత స్వామి ఉదయం సప్పరంపై పట్టణంలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**సుపరిపాలన - తొలి అడుగులో మంత్రి గుమ్మడిసంధ్యారాణి ఆత్మీయ పలకరింపు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలిగిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఎల్‌ఏ సాగరంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. సూళ్లూరుపేట శాసన సభ్యరాలు ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో మంత్రికి నాయకులు పూల బుకెలు, శాలువలతో సత్కరించి స్వాగతం పలికారు. మహిళలు కర్పూర హారతులు పట్టి పూలబాట వేశారు. అనంతరం కాలనీలో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అనంతరం ఏఎంసి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల దుష్ట, దుర్మగ, సైకో పరిపాలన నుంచి విముక్తి పొంది ఏడాది పూర్తి చేసుకున్నామన్నారు. ఐ ం ్ స్ లా గ్ జగ న్మో వా న్రె డ్డి అధికారంలోకి రాగానే మూడు సంవ త్సరాలు కరోనా, రెండు సంవత్సరాలు శవాల ఓదార్పుతో సరిపోయిందన్నారు. రాష్ట్ర ప్రజలు గత ఐదేళ్ల పరిపాలనకు విసుగు చెంది వైసీపీ ని 11 సీట్లకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వంపై విషం చల్లేందుకు బాబు షూరిటీ.. మోసం గ్యారంటీతో వస్తున్న వైసీపీ నాయకు లను కాలర్ పట్టుకుని నిలదీయాలన్నారు. చంద్రబాబు నాయుడును ఇంకా బ్రతకడం అవసరమా అన్న పేర్ని నాని .. మనిషివా.. రాక్షసుడివా అని ప్రశ్నించారు. మీ ఇంట్లో తల్లిదండ్రులను కూడా వయస్సు మీరిందని చంపేస్తారా అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని, భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాలను సైతం తాకట్టు పెట్టేశారన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకాలను అమలు చేయను న్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**సీఎం చంద్రబాబు తన రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**
**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో సుపరిపాలన అందించినట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తోనే అన్ని వర్గాలకున్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఇపుడు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ విధమైన అభివృద్ధి జరగలేదు సంక్షేమమని చెప్పి సంక్షేమం కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టినా ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకే దక్కినఘనత అని చెప్పారు. రాష్ట్రంలో రూ. 200 ఉన్న పింఛనను రూ. 2వేలు చేసింది, గత ప్రభుత్వం రూ. 3వేలు వేలు చేసిన పింఛనను ఒకేసారి రూ. 4 వేలకు పెంచిన సీఎం చంద్రబాబు పేదల పక్షపాతిగా చిరకాలం నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యులు, మాజీ కేంద్రమంత్రి పన బాక లక్ష్మి, టీడీపీ జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడు పేట మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, మాజీ జడ్పీటీసీ పేరం శెట్టి శ్రీ రామ్ ప్రసాద్, జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు గున్నం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆకుతోట రమేష్, సంచి కిష్టయ్య, ఓజిలిమండల అధ్యక్షులు గుజ్జల పూడి విజయ్‌కుమార్‌నాయుడు, శ్రీని వాసులు నాయుడు, డాక్టర్ దార అంకయ్య, పొట్లపూడి రాజేష్, రవీందర్ రెడ్డి, దార్లరాజేంద్ర, కోటేశ్వరరావు, ధనుంజయ పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

# నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం కల్పించండి

### లాయర్ పార్థసారథి రెడ్డి



**నాయుడుపేట,మేజర్‌న్యూస్** నాయుడుపేటకు చుట్టుపక్కల మండలాల్లో ఉన్న సుమారు 700 పైగా డయాలసిస్ పేషెంట్ల దూరప్రాంతాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ అవసరం లేకుండా నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ (రక్త మార్పిడి)సౌకర్యం కల్పించాలని వైద్య ఆరోగ్య మరియు కుటుంబ శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ కు లేఖ రాసినట్లు నాయుడుపేట మాజీ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లాయర్ వెందోటి.పార్థసారథి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన ఈ లేఖకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో లక్ష మందికి పైగా జనాభా ఉన్నారని వీరే కాకుండా చుట్టుపక్కల కంపెనీలలో పని చేసేందుకు చుట్టుపక్కల పల్లె నుంచి సుదూర ప్రాంతాల నుంచి వచ్చినవారు 40 వేలకు పైగా ఉన్నారని వీరందరి సౌకర్యార్థం ఈ మధ్యనే నాయుడుపేట ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచారని కానీ అందులో డయాలసిస్ సంబంధించిన విభాగం లేకపోవడంతో వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. నాయుడుపేట చుట్టుపక్కల మండలాలైన ఓజీలి,చిట్టమూరు, దొరవారిసత్రం, పెళ్లకూరు, సూళ్లూరుపేట, తడ మండలాల నుంచి నెల్లూరు, తిరుపతి,చెన్నై లకు వెళ్లాలంటే వంద కిలోమీటర్లలకు పైగా వెళ్ళవలసిన పరిస్థితి ఉందని పేదవాళ్లకు దీని భరించే స్తోమత లేక చెప్పరా అని అగసాట్లు పడుతున్నారని ఒక్కో మండలంలో సగటున 30 నుంచి 60 మంది వరకు బాధితులు ఉన్నారని నాయుడుపేట వీటన్నిటికీ కేంద్ర ప్రాంతమని ప్రజల సమస్యలను రోగుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని వారిపై దయతో నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు ఈ సౌకర్యాన్ని కల్పించాలని కోరినట్లు తెలియజేశారు.

# అక్క,తమ్ముడును అభినందించిన సిఐ మహేశ్వర



**చిత్తూరు(అర్బన్),(జూలై 20):** చిత్తూరు ఫారెస్ట్ రోడ్, డీర్ పార్క్ వద్ద ఆదివారం ఇద్దరు పిల్లలు ఏడుస్తూ ఉండడంతో అటువైపు వెళుతున్నటువంటి అక్క, తమ్ముడు అయినటువంటి కట్టమంచికి చెందిన భరత్ రాజ్ మరియు గుణశ్రీ తప్పిపోయినట్టు పిల్లలిద్దరిని గమనించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.ఈ సందర్భంగా చిత్తూర్ వన్ టౌన్ సిఐ మహేశ్వర పిల్లలతో మాట్లాడగా వారి పేర్లు ఎం.యస్మిత, వయసు 7 సం.లు ఎం. తనుశ్రీ, వయసు 05 సం.లు మరియు వారు సంతపేటకు చెందిన తమతండ్రి ఏం. ధనరాజ్ తో పాటు గా డీర్ పార్క్ వద్దకు ఆడుకోవడానికి వచ్చామన్నారు.మిస్ అయిన ఇద్దరు పిల్లలు దగ్గర తల్లిదండ్రుల వివరాలను సేకరించి పిల్లల నానమ్మ ఇంద్రాణి ఫోన్ ద్వారా విషయం తెలియచేసి ఆమెను స్టేషన్ కు పిలిపించి పిల్లలిద్దరిని వారి నానమ్మ ఇంద్రాణి కి జాగ్రత్తగా అప్పగించారు.అనంతరం పిల్లలను స్టేషన్ కు అప్పగించిన అక్క తమ్ముడు లను సిఐ మహేశ్వర అభినందించారు.యువత అందరు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సిఐ కోరారు.



# మెకానిక్ల సంక్షేమం కోసం నిరంతర కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లాలోని కాక, రాష్ట్ర వ్యాప్తంగానున్న మెకానిక్ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎన్ఆర్.భాషా తెలిపారు. ఆదివారం యూత్ హాస్టల్లో శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్, నవ్యాంధ్ర టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మెకానిక్ కార్మికులకు ఏ కష్టమొచ్చినా తక్షణమే వారికి అండగా నిలిచి తాము ముందుంటామని స్పష్టం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నేతలు పులిగోరు మురళి కృష్ణారెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డిలకు అసోసియేషన్ భవనానికి స్థలం కేటాయించాలని అసోసియేషన్ నేతలు వినతి పత్రం సమర్పించారు. వీరి వినతి పట్ల స్పందించి వారు స్థలం కేటాయింపుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేసన్. అధ్యక్షుడు పి.మోహన్, ఉపాధ్యక్షుడు చందు, కార్యదర్శి హరిప్రసాద్, కోశాధికారి ఎస్.షఫీ, సహాయ కార్యదర్శి వి.ఆనంద్, సబ్యులు మధుకుమార జాకీర్, విశ్వనాథ్, ప్రసాద్, భవాని శంకర్, అశోక్, సాంబశివరావు, అన్వర్ భాషా, గోపినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడా విజేతలకు బహుమతులు పంపిణీ..

### ముఖ్యఅతిథిగా చిత్తూరు ట్రాఫిక్ సిఐ హాజరు

**చిత్తూరు(అర్బన్),(జులై 20):** ఫుట్ బాల్ పోటీల్లో విజేతలుగా జూనియర్ కేటగిరి బి.వి రెడ్డి స్కూల్ మరియు సీనియర్ కేటగిరి విజేతలుగా మెసానికల్ ఎఫ్.సి నిలిచింది.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా కేంద్రమైన మెసానిక్ మైదానంలో ఆదివారం ఫుట్ బాల్ పోటీలు నిర్వహించారు.ఫైనల్స్ లో జూనియర్ (బి.వి రెడ్డి స్కూల్) మరియు సీనియర్ (మెసానికల్ ఎఫ్.సి) గెలుపొందారు.రన్నర్ గా జూనియర్స్ (మెసానికల్ ఎఫ్. సి) మూడోవ ప్లేస్ లో (న్యూ యార్క్ స్కూల్) నిలిచారు.సీనియర్ కేటగిరి లో (తిరుపతి) రన్నర్స్ గా,(పలమనేరు) మూడోవ ప్లేస్ గా నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ట్రాఫిక్ సిఐ హాజరై ఫుట్ బాల్ విన్నర్ కు మరియు రన్నర్స్ కు బహుమతులు పంపిణీ చేశారు.సిఐ మాట్లాడుతూ.....క్రీడా పట్ల మానసిక ఉల్లాసం, ఉత్సాహాన్ని పొందవచ్చన్నారు. ఇటువంటి అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడలో కూడా రాణించాలన్నారు.అనంతరం క్రీడా నిర్వహించిన ఫుట్ బాల్ కోచర్ లు వివేక్,కృష్ణ,హరీష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.సి.ఓ బాలాజీ,32వ డివిజన్ కార్పొరేటర్ గణేష్ తదితరులు ఉన్నారు.





# వ్యాపార రంగంలో ఉన్నతికి చక్కటి వేదిక బీఎస్ఐ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** వివిధ వ్యాపార రంగాలు, పారిశ్రామిక రంగాలలోని వారు ఉన్నతంగా ఎదిగేం దుకు బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేష నల్(బీఎన్) చక్కటి వేదికగా దోహద ˇపడుతుందని తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి తెలిపారు. బీఎన్ఐఐ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్లో కాన్క్లేవ్-2.0 పేరుతో అతి పెద్ద వ్యాపార, పారిశ్రామిక వేత్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వెయ్యికిపైగా బిజినెస్ సంస్థలను ఒక చోట చేర్చి బిజినెస్ ఐడియాలజీ లను ఇతర కంపెనీలతో పంచుకునే విధంగా బీఎన్ కృషి చేయడం అభినందనీయమన్నారు. నేటి సమాజంలో యువకులు ఉద్యోగాల కోసం చూడకుండా వ్యాపార సంస్థలను ప్రారంభించి సంపాదనే లక్ష్యం కాకుండా సమాజ సేవ కోసం పని చేయాలని పిలుపు నిచ్చారు. బీఎన్ ఈడీ సంతోష్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు దేశ వ్యాప్తంగా బీఎన్ ఐ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా ఇలాంటి సమ్మేళం ద్వారా వ్యాపారవేత్తలకు అభివృద్ధి పథంలో నడిచేందుకు పరిస్పర పరిస్పర సంబంధాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి దోహదపడుతున్నట్లు తెలిపారు. స్వలాభాపేక్ష లేకుండా వ్యాపారాభివృద్ధే లక్ష్యంగా బీఎన్ఐ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి విచ్చేసిన బీఎస్ఐ సభ్యులు, పారిశ్రామి వేత్తలు స్వపరిచయాలతో పసర్పరం వ్యాపార అభివృద్ధిలో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించుకుని పరస్పర సహకారం అందుకున్నారు. ఈ వ్యాపార వేత్తల సమ్మేళనంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యాపార రంగ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ తిరుపతి రీజియన్ చైర్మన్ మణి సందీప్, కో చైర్మన్ టెంకాలయ దుర్గాప్రసాద్, కన్వీనర్ యుగంధర్, స్పాన్సర్ కో ఆర్డినేటర్ వంశీకృష్ణారెడ్డి, సాయికిరణ్, స్వాతి పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు జాబ్ మేల

- నేడు కడ ఆధ్వర్యంలో ప్రీ-స్క్రీనింగ్ రౌండ్ ఇంటర్వ్యూ ప్రాసెస్ ట్రైనింగ్.
- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మాత్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవ ర్గంలో నిరుద్యోగ యువ తకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నేడు ప్రీ-స్క్రీనింగ్ రౌండ్ ఇంటర్వ్యూ ప్రాసెస్ ట్రైనింగ్ నిర్వహించనున్న ట్లు కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ ఒక ప్రకటనలో తెలిపారు.1 ఎం 1బి గ్రీన్ స్కిల్స్ అకాడమితో కలిసి కడ (కుప్పం ఏరియా డెవల ప్మెంట్ అథారిటీ) ఆధ్వర్యంలో నేడు జాబ్ మేల నిర్వహించ నున్నారు.ఈ జాబ్ మేళాలో పాల్గొనేందు కు 21 జూల్కె 2025 నా జరిగే ప్రీ - స్క్రీనింగ్ లో పాల్గొని ఇంటర్వ్యూ ప్రాసెస్ ట్రైనింగ్ తీసుకొని, 22 జూల్కె 2025 నా జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేల లో ఐబిఎఫ్ఎస్ ఐ సెల్స్, తయారీ, రిటైల్, టెలికాం, ఎడ్యుకేషన్, ఐటీ/ ఐటీఇఎస్ మరియు మరెన్నో ఇండస్ట్రీలు పాల్గొననున్నాయి.ఈ జాబ్ మేళలో పాల్గొనే నిరుద్యోగులు 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ అర్హులని తెలిపారు.కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,పుణె వంటి ప్రదేశాలలో వర్క్ ప్లేస్ మెంట్ ఉంటుందని తెలిపారు. శాలరీ రూ 14,000/- నుండి రూ 60,000/- వరకు ఉంటుందనీ తెలిపారు. 21 జూలై 2025 సమయం: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యా హ్నం 3:00 గంటల వరకు ప్రీ-స్క్రీనింగ్ రౌండ్ జరుగును.ఈ జాబ్ మేళా లో 20o ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నాయని నిరుద్యోగ యువత ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ మేళాలో పాల్గొనేందుకు రిజి స్ట్రేషన్ లింక్ ద్వారా **https: //bit.ly/1m1bplacements** లేదా ప్రకాష్, 9110652990 (1ఎం1బి ప్లేస్‌మెంట్ అధికారిని) సంప్రదించాలని వారు తెలిపారు.

### విజయవంతంగా ఉచిత

# కంటి ఆపరేషన్ల శిబిరం

**- 59 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక**

**కుప్పం, మేజర్ న్యూస్:** సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఆదివారం కుప్పం ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల పరీక్షా శిబిరము నిర్వహించారు. ఈ శిబిరానికి దాదాపు 220 మంది కంటి రోగులను పరీక్షించి వీరిలో 59 మందికి కంటి ఆపరేషన్ గాను ఎంపిక చేయడం జరిగిందని సాయి మాతా సేవా ట్రస్టు వ్యవస్థపకులు జగదీష్ బాబు తెలిపారు.వీరికి సోమవారం బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది రాజేష్, లావణ్య, నేత్ర, మటార్లపల్లి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో పుంగనూరు ఊపిరి తీసుకుంది

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలో రెండవ స్థానంలో ఉండి జగన్ రెడ్డి అరాచకాలకు ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు భారీగా గండి కొట్టిన వేల కోట్ల రూపాయలు మద్యం కుంభకోణంలో ఎంపి మిథున్ రెడ్డి అరెస్టుతో పుంగనూరు ఊపిరి తీసుకుందని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ



నాడు వైసిపి ప్రభుత్వంలో అక్రమంగా అరెస్టైన చంద్రబాబు అంశాన్ని లోక్‌సభలో ప్రస్తావించిన బిసి నాయకుడు, నాటి యువ ఎంపి రామ్మోహన్ నాయుడును అసభ్య పదజాలంతో దూషించిన మిథున్ రెడ్డి అహంకార ధోరణికి నొచ్చుకున్న కోట్లాది మంది బిసిల హృదయాలు మిథున్ అరెస్టుతో సంతోష పడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి డా.జి.దశరథాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి,రియాజ్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆడికృత్తిక సందర్భంగా స్వామిని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలు ఉండాలని మనస్ఫూర్తిగా కుమారస్వామిని వేడుకుంటూ అందరూ బాగుండాలా అందులో మనము ఉండాలని కోరాను అని తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏడాదిలో 185 రోజులు ప్రతినిత్యం ఉత్సవాలు నిర్వహిస్తారు. అటువంటి ఉత్సవాలలో భాగంగా ఆడినెల ఏర్పాటైన ఆడికృత్తిక విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముగరాల గణేష్, కొల్లూరు హరినాథ్ నాయుడు, సుధీర్, ప్రసాద్, ఈశ్వర్‌సాయి పాల్గొన్నారు.

## పల్లెపల్లెలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం కొలతూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపల్లెలో కాంగ్రెస్‌పార్టీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నపలమనేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అమరావతి పరిరక్షణ కమిటీ మెంబర్ బి.వి.ఎం.శివశంకర్ పర్యటించారు.



ఆయన ఆధ్వర్యంలో మండల ప్రెసిడెంట్ శంకర్ కుమార్ తో కలసి గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయనకు తెలియజేశారు.పెద్దపంజాణి మండలంలోని ఆదివారం పల్లె పల్లె కాంగ్రెస్ కార్యక్రమంలోభాగంగా పర్యటించడం జరిగింది ఈ గ్రామం నందు రోడ్లు బాగాలేవు, ఈ గ్రామంలో పూర్తిగా రోడ్డు కాలువలు కొంతమందికి బాత్రూంలు లెట్రిన్లు లేవు కాలువలు లేనందున గ్రామంలోని మురికి నీరు వాన నీరు బాత్రూం నీరు రోడ్డుపైన నీరు నిలుస్తుందన్నారు. దీనివల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి అధికారులు దీని పైన దృష్టి పెట్టి ఆ గ్రామానికి కావలసిన మౌలిక వసతులను కలగజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయశంకర్ కుమార్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దొరస్వామి, ఎస్ఎస్ఎల్ ప్రెసిడెంట్ రెడ్డప్ప, బీసీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మణ, మండల ఉపాధ్యక్షుడు చిన్న మల్లప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా బాబును కలిసిన కూటమి నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఏఎంసీ చైర్మన్‌గా షమీపతి యాదవ్‌ను ఎన్నిక చేసిన సందర్భంగా ఆదివారం కూటమి నాయకులు 50కార్లలో రొంపిచర్ల వరకు ర్యాలీగా వెళ్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చల్లాబాబుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సుబ్రమణ్య స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిణి సమీపంలో ఉన్న కుమారగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో



ఆదివారం కృతక సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు ఆదాయం రూ.56వేల 99లు ఆదాయం వచ్చినట్లు ఈఓ కృష్ణనాయక్ తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజుల ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సుపరిపాలన కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం

### పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆదివారం ఏర్పేడు మండలం రావిళ్లవారి కండ్రిగ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. గడిచిన సంవత్సరం కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామ ప్రజలకి తెలియజేసి, రాష్ట్ర అభివృద్ధి ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని అలాగే రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలియజేసిన ఏర్పేడు మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి , పున్నారావు, సూరి నాయుడు, బాబునాయుడు, బత్తల గిరినాయుడు, రవి నాయుడు, (యూనిట్) సుబ్రహ్మణ్యం(యూనిట్) చంద్రరెడ్డి, క్రిష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, గణేష్ నాయుడు, చలపతి నాయుడు, ఆర్. కిషోర్, మోహన్, రవి నాయుడు, గిరి నాయుడు, హేమచంద్ర, మురళి నాయుడు, క్రిష్ణయ్య, హరి, మని, మనోహర్ నాయుడు,



ధనంజయులు, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, కృష్ణవేణి, రాజగోపాల్, మునేశ్వర్, జి.సుబ్బుయాదవ్, రాంబతయ్య, ఎస్. అంకయ్య, ప్రసాద్ నాయుడు, సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు, మని, వెంకటేష్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రావిళ్లవారికండ్రిగ పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి పిలుపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆదానీ కంపెనీ ప్రయోజనాల కోసమే స్మార్ట మీటర్లను బిగిస్తున్నారని,ప్రజలపై భారాలు మోపే స్మార్ట్



మీటర్లను వ్యతిరేకించాలని ఆదివారం యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ పిలుపు నిచ్చారు. గత ఎన్నికల సమయంలో లోకేష్ స్మార్ట్ మీటర్లును పగలగొట్టండని పిలుపు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు స్మార్ట్ మీటర్లుపై అధికారంలోకి వచ్చిన తర్వాత నోరుమెె దపకపోవడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లకు, విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 16 తేదీ నుండి ఆగస్టు 4తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యతికిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిటిడిని నిత్యం వివాదాలకు కేంద్రంగా మారుస్తున్నారని, కేంద్రంలోని బిజెపి నాయకులు, మంత్రులు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం ఇందుకు మినహాయింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుపతిని కేంద్రం చేసుకుని మత ఉద్రిక్తతలు పెంచటమే బిజెపి లక్ష్యం అని, ఈ చర్యల పట్ల ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యను దూరం చేయడానికే స్కూళ్ల విలీనం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. జిల్లా అభివృద్ధికి టిటిడి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపుల్లో ప్రతినెల 1 తేదీ నుండి 15 తేదివరకు సరుకులు పంపిణీ చేస్తామని చెప్పిన ఎక్కడ అమలు కాలేదన్నారు. జిల్లాలో గుర్తించిన సమస్యలపై నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం, అంగేరి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి.సాయి లక్ష్మి, ఆర్.లక్ష్మి, ఎస్.జయచంద్ర, కె.వేణుగోపాల్, శివకుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎనిమిదో రోజుకు చేరిన ఇంజనీరింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె : సీఐటీయు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని నాన్ ఆఫ్కాస్ వారిని ఆప్కాస్ లోకి ఎక్కించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు కలిసి చేపట్టిన ఎనిమిదో రోజుకు చేరింది సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు వెంటనే ఇవ్వాలని అన్నారు. గత ఎనిమిది రోజుల నుండి సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారని అన్నారు.




అలాగే గత ఐదు రోజుల నుండి పారిశుధ్య కార్మికులు కూడా రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్స్ సాధన కోసం సమ్మెలో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించి జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు పెంచాలని అన్నారు. జీతాలు పెంచేంతవరకు పోరాటం ఆగదని అన్నారు సిఐటియు కార్యదర్శి శివ కవి ముకుంద మాట్లాడుతూ రాష్ట్రంలో సమ్మెలోకి దిగకు ముందు గత సంవత్సరం రోజులుగా ముఖ్యమంత్రికి ,మంత్రి లోకేష్‌కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకి, మున్సిపల్ శాఖ డిఎంఏకి, ప్రిన్సిపల్ సెక్రెటరీకి, వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంతవరకు జీతం పెంచకపోవడం దుర్మార్గమన్నారు అనంతరం ఆవాజ్ సంఘం నాయకులు హలీమ్ కాల్ దీక్ష శిబిరంలో కూర్చుని మద్దతు తెలియజేశారు మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఎల్లవేళల మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు అనంతరం యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి రామ్మూర్తి సుబ్బారావు రాధాకృష్ణ తగితర యూటీఎఫ్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శంకర్ మద్దతు తెలియజేశారు మీరు చేస్తున్న పోరాటానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు అన్నారు.దచ ఈ కార్యక్రమంలో సిఐటియు విభాగం నాయకులు నాగరాజు రామచంద్రయ్య శ్రీనివాసులు కృష్ణయ్య వీరస్వామి రమేష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** అమ్మవారి దర్శనానికి వస్తూ తిరిగి వెళుతుండగా స్కూటర్ బోల్తా పడి ఓ యువకుడు తీవ్రంగా గాయాల పాలయ్యాడు. ఓబిరెడ్డిపల్లికి చెందిన మోహన్ 27 బోయకొండ గంగమ్మ దర్శనానికి వచ్చి దర్శించుకుని వెళుతుండగా ఎల్లంపల్లి స్టేజి వద్ద అతను వెళుతున్న స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మోహన్ కు తీవ్ర గాయాలయ్యాయి, గాయపడ్డ అతన్ని స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గడప గడపకు తొలిఅడుగు కర పత్రాలు పంపిణీ



**పుత్తూరు, మేజర్ న్యూస్** నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించి వారి అవసరాలను టిడిపి యాప్ నందు వివరాలను పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు , 19 వ వార్డు ప్రధాన కార్యదర్శి, నగరి నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ కుమార్ , 71వ బూత్ కన్వీనర్ చెంచయ్య , బీసీ నాయకులు పెంచలయ్య, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి జనార్ధన్ రెడ్డికి ఆర్అండ్‌బి అధికారుల స్వాగతం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతికి ఆదివారం విచ్చేసి న రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులు..మంత్రికి పుష్పగుచ్ఛం అందించి.. శాలువాతో సత్కరించారు తిరుపతి శ్రీనివాస్, తిరుపతి రూరల్ శైలజ, పుత్తూరు అమరనాథ్ రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, చిత్తూరు సురేష్, తిరుపతి రాజా నాయక్, ప్రభాకర్ తదితరులు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లాలో జరుగుతున్న రహదారుల అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను ఆరా తీశారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,నేడు మధ్యాహ్నం గూడూరు నియోజకవర్గంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొనున్నారు.

## శ్రీ.చెంగాళ్మమ్మను దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యే





**సూళ్లూరుపేట మేజర్, న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ.చెంగాళ్మమ్మ పరమేశ్వరీ అమ్మ వారిని దర్శించు కునేందుకు ఆంధ్ర రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఆదివారం ఆలయానికి విశ్చేశారు. వీరికి సూళ్లూరుపేట నియోజక వర్గం శాశన సభ్యులు డాక్టర్ ఎన్. విజయశ్రీ, తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జీ మాజీ పార్ల మెంటు సభ్యులు నెలవల సుబ్రమణ్యం ఆమెకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయ ఇన్ చార్జీ ఇ.ఓ ప్రసన్న లక్ష్మీ ఆలయ సాంప్రదాయాల తో మంత్రి సంధ్యారాణికి స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ పసాదాలను అందజేశారు. ఇందులో భాగంగా శ్రీ. చెంగాళ్మమ్మ మహిమలను గుర్చిమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, పార్ల శారది, ఎ.జి.కిషోర్, శ్రీదర్, శ్రీనివాసులు, ఆలీ బాయి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా భక్తులకు ఉచితంగా షిరిడి యాత్ర

అభయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి




**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** చిత్తూరు నగరం లోని కట్టమంచి నందు గల అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 వ ఏడాది షిరిడీ యాత్రను ఆదివారం అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి, నిర్వాహకులు లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది సాయిబాబా భక్తులకు షిరిడి యాత్రకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విచ్చేశారు.. ఈ సందర్భంగా స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల యాత్రకు ఏర్పాటు చేసిన బస్సులను జిల్లా కలెక్టర్, చిత్తూరు తిరుపతి ఎమ్మెల్యేలు జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో అభయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు రామ్మూర్తి రెడ్డి, లోకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడీ యాత్రను 500 మందికి ఉచితంగా తమ ట్రస్టు ద్వారా కల్పించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ నేపద్యంలో ఆదివారం యాత్రను చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తో పాటు జిల్లా అధికారులు టిడిపి నేతలతో ఘనంగా ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు చిత్తూరు నుండి ఈ యాత్ర ప్రారంభమై 10 గంటలకు తిరుపతి చేరుకుంటుందని అనంతరం ట్రైన్ ద్వారా యాత్రికులు షిరిడికి బయలుదేరి వెళ్తారని తెలిపారు. ప్రధానంగా వృద్ధులు, పేదలు. శిరిడి యాత్రకు ఆరోగ్య, ఆర్థిక సమస్యలు కారణంగా వెళ్ళలేని వారికి ఈ అవకాశం కల్పించడం జరిగిందని 21వ తేదీన షిరిడీకి చేరుకుని షిరిడి సాయినాథుని దర్శించుకున్న అనంతరం రెండు రోజులపాటు సమీప ప్రాంతంలో గల ప్రధాన ప్రదేశాలను కూడా దర్శించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అలాగే 24న షిరిడి నుండి బయలుదేరి 25వ తేదీన యాత్రికులు చిత్తూరుకు చేరుకుంటారని స్పష్టం చేశారు. ఈ యాత్రను అభయ సాయి ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. షిరిడి యాత్రలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని చర్యలను తీసుకున్నామని, భాగంగానే 50 మంది భక్తులకు ఒక వాలంటీర్ ను ఏర్పాటు చేశామని, భక్తులకు అస్వస్థత ఏర్పడితే చికిత్స అందించడానికి ఇద్దరు డాక్టర్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రానున్న సంవత్సరంలో మరింత ఎక్కువ మంది భక్తులకు షిరిడి యాత్రకు ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, బిజెపి నాయకురాలు దుర్గా రామకృష్ణ, ఇతర తెలుగుదేశం నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజానేతల అరెస్టులు కాదు - ప్రజాహక్కుల హరించడమే..!

ఎం పి మిథున్ రెడ్డి అరెస్ట్ కు మాజీ మంత్రి ఆర్ కే రోజా నిరసన

**పుత్తూరు, మేజర్ న్యూస్:** ప్రజానేతల అరెస్టులు కాదు, ప్రజాహక్కులను హరించడమే అని మాజీ మంత్రి ఆర్ కే రోజా అన్నారు. ఆదివారం పుత్తూరు పట్టణంలో వున్న వైఎస్ ఆర్ విగ్రహం వద్ద ఎం పి మిథున్ రెడ్డి అరెస్ట్ కు ఆమె ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పుత్తూరు పట్టణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ మంత్రి ఆర్.కే. రోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసిన అంశాన్ని ఖండిస్తూ వారు అక్కడే నిరసన చేపట్టారు. అలాగే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న విధానాలను తప్పుబడుతూ నగరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున ఈనిరసనలో పాల్గొన్నారు. ప్రజానేతల అరెస్టులు కాదు, ప్రజాహక్కుల హరించడమే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## సదాశివేశ్వరాలయ భూముల రక్షణకు నిరసన

గ్రూపు టెంపుల్ అధికారి వైఫల్యంపై మురగా రెడ్డి ఆగ్రహం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు,కార్వేటినగరం రోడ్డులో ఉన్న శ్రీ కామాక్షాంబిక సమేత శ్రీ శివేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నా, వాటిని రక్షించడంలో గ్రూపు టెంపుల్ అధికారి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ, సమాచార హక్కుల వేదిక పుత్తూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టనుంది. ఈ మేరకు ఇప్పటికే గత నెల 24న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత అధికారులకు లేఖలు పంపించినప్పటికీ, ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె. మురగారెడ్డి తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే దేవదాయ శాఖ జిల్లా అధికారులకు కూడా లేఖలు పంపినట్లు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ సమస్యపై సంబంధిత శాఖఉన్నతారులు అధికారుల నిర్లక్ష్యంపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం సాధ్యమైన అన్ని న్యాయ మార్గాలను అనుసరించనున్నామని పేర్కొన్నారు.

# ఎస్‌డిపిఐ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలి!



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు ఆదివారం బిజెపి నాయకులు ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు క్షమాపణ చెప్పాలని నిరసన కార్యక్రమం తెలిపారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజుమాట్లాడుతూఅస్సాం ఘటనపై మాట్లాడుతూ శనివారం ఎస్ డి పిఐ పార్టీ నాయకులు ప్రధాని మోడీ ని ఏక వచనం తో మాట్లాడటం పై ఆయన మండిపడ్డారు ఆయనమాట్లాడుతూ ప్రధానమంత్రి దేశ అభివృద్ధి కోసం వివిధ పథకాలతో ప్రజలకు లబ్ది చేకూరుస్తున్నారని వివిధ దేశాలలో ఆయన సేవలను గుర్తించి పురస్కారాలు అందిస్తుంటే ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు జరిగిన వాస్తవాన్ని పక్కనపెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా అంబానీ వారిపై ఏక వచనంతో సంభోదించి మాట్లాడడం సబబు కాదని దీనిపై పుంగనూరు ఎస్ డిపిఐ నాయకులు భేషరతు గా 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి నాయకులు నిరసనలు చేపడతామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో రాజారెడ్డి టీవీఎస్ ప్రసాద్ చంద్రశేఖర్ రాజువెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏఎంసి చైర్మన్‌ను కలిసిన జనసైనికులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** నాయుడుపేట పట్టణ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా నూతన పదవి దక్కించుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్‌ను పెళ్లకూరు మండలానికి చెందిన జనసైనికులు నాయుడు పేటలోని జనసేన కార్యలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి మూమెంటో ఇచ్చి అభినంద నలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చావాలి గ్రామానికి చెందిన జనసేన యువ నాయకులు శ్రీపతి ఉపేంద్ర, క్రాంతి, చక్రి, నరసింహ, అశోక్ పాల్గొన్నారు.

## యోగుల పర్వతంలో ఆడి కృత్తిక వేడుకలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఆడి కృత్తిక సందర్భంగా రామచంద్రాపురం మండలంలోని యోగుల పర్వతపై ఉన్న జ్ఞాన కుమారస్వామి వారికి ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రా పురం మండలం యోగుల పర్వతపై ఆదివారం ఆదికృత్తిక సందర్భంగా జ్ఞాన కుమారస్వామి వారికి ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు. ఉదయం స్వామి వారికి పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంక రించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఏకవీర సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులు తీర్థ ప్రసాదాల అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

## ఏటీఎం లావాదేవీల వెనుక ఎవరి లాభం?

### మాజీ మంత్రి రోజాపై టీడీపీ కార్యకర్తల ఆగ్రహం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కామాక్షి సమేత ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు మాజీ మంత్రి రోజాపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యుల్లో ఒకరైన దిలీప్ కుమార్ మాట్లాడుతూ మా నాయకుడైన గాలి భాను ప్రకాశ్‌పై మాజీ మంత్రి రోజా చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. అంతేకాకుండా, రోజా మంత్రిగా పనిచేసిన హయాంలో ఆలయ స్థలంలో ఏటీఎం ఏర్పాటు వ్యవహారంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఆలయ స్థలాన్ని అద్దె ఒప్పందం లేకుండానే ఏటీఎంకు ఉపయోగిం చేందుకు అనుమతినిచ్చారు. ఈఓ అనుమతితో ఏకాంబరం అనే వ్యక్తికి స్థలాన్ని అప్పగిం చారు. ఆలయానికి నెలకు కేవలం రూ.1500 మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. కానీ ఏటీఎం ద్వారా నెలకు రూ.16000 వరకు ఆదాయం వసూలవుతోంది. మిగిలిన డబ్బు ఎవరికి లాభంగా మారుతోంది?" అని దిలీప్ ప్రశ్నించారు.

## లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా కె.ఆర్.జయశంకర్

**పలమనేరు మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా కె. ఆర్ జయ శంకర్ రెండవసారి




నియమితులైనారు. మొదటి సంవత్సరంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి డైరెక్ట్ గవర్నర్ లయన్ అశ్వత్త నారాయణస్వామినీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. నూతన ప్రెసిడెంట్ కె.ఆర్. జయశంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉంటున్న ఎంతోమంది పేద ప్రజలకు లయన్స్ క్లబ్ సేవా కేంద్రం ద్వారా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నూతన ప్రెసిడెంట్ గా కె.ఆర్ జయశంకర్, సెక్రటరీ డాక్టర్ మహమ్మద్, ట్రెజరర్ పొగలెంది, వైస్ ప్రెసిడెంట్ గా జే. గుణశేఖర్, వైస్ ప్రెసిడెంట్ 2 ఎం. పలని, లయన్స్ టమీర్ అండ్ టైల్స్ టిస్టర్ ఆర్.ఎస్ ప్రకాష్, ఎన్నుకోవడం జరిగింది. ఈ 2025-26 సంవత్సరంలో వీరు సేవా కార్యక్రమాలు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్, డాక్టర్ రవి, సత్య ప్రకాష్, సత్యనారాయణ, దివాకర్ ప్రసాద్, వేణుగోపాల్ గుప్తా, ఎండి ఎన్. డి బాబు, జై సింగ్, రఘుపతి, రమేష్ బాబు, రాజప్ప, శ్రీనివాసులు శెట్టి, నరేంద్రబాబు, రాజారెడ్డి, శ్రీనాథ్, మత్తెం శ్రీధర్, సునీల్ కుమార్, అమర్నాథ్ రెడ్డి, నాగేంద్ర, శివ శంకర్, సయ్యద్ సాహిద్, వీరభద్రయ్య, రామలింగయ్య శెట్టి, వీరితోపాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నడకతో ఆరోగ్య ప్రయోజనాలు, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం

### మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నడక వంటి సాధారణ వ్యాయామం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ తెలిపారు. ఆదివారం పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎల్. మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయమని ప్రశంసించారు. మున్సిపాలిటీలో పరిశుభ్రత అంతంతమాత్రంగానే ఉన్నదని, ప్రతి ఒక్కరూ తమ గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణంలో ఎక్కడైనా పరిశుభ్రత సమస్యలు ఉంటే, వాటిని మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. చెత్తను ఒకే చెత్తబుట్టిలో వేయాలని, సిబ్బంది ఇంటికే వచ్చి చెత్తను తీసుకెళ్లి డంపింగ్ యార్డులో పడేస్తారని తెలిపారు. రోడ్డుపై చెత్త వేయడం వల్ల దోమలు, దుర్వాసన, వ్యాధుల ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ గవర్నర్ మాధవ నాయుడు, వాకర్స్ ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, లీగల్ అడ్వైజరీ మురుగేషన్ రెడ్డి, కేకేసి కళాశాల చైర్మన్ కె. కుప్పయ్య శెట్టి, వైస్ చైర్మన్ నరసింహారావు, మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, రఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ పాండే జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో శ్రీ మంగళ్ పాండే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ మంగళ పాండే (మరణం 8 ఏప్రిల్



1857) ఒక భారతీయ సైనికుడు, అతను 1857 భారత తిరుగుబాటుకు దారితీసిన సంఘటనలలో కీలక పాత్ర పోషించాడు. ఈ తిరుగుబాటు తూర్పు ఇండియా కంపెనీ రద్దుకు బ్రిటిష్ రాజ్ ప్రారంభానికి దారితీసింది. అతను బెంగాల్ ఇండియన్ ఇన్ఫాంట్రీ 34 వ రెజిమెంట్ లో ఒక సైనికుడు.1984 లో భారత రిపబ్లిక్ అతని జ్ఞాపకార్థం ఒక తపాలా స్టాంపును విడుదల చేసింది. అతని జీవితం చర్యలు అనేక భారతీయ చలనచిత్ర నిర్మాణాలలో కూడా చిత్రీకరించబడ్డాయి శ్రీ మంగల్ పాండే గారి గురించి ఆర్ఎస్ఎస్ శ్రీనివాసులు పూర్తి పాఠాన్ని కార్యకర్తలకు తెలియజేశారు. పాట రూపంలో కూడా వారిని అభినందించారు. శ్రీ మంగళ్ పాండే బ్రిటిష్ వారిపై యుద్ధాన్ని ప్రకటించిన స్వాతంత్ర సమరయోధుడు శ్రీ మంగళ్ పాండే గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అబ్బూరి తాతయ్య, అబ్బూరి రమాదేవి, రామచంద్ర, ఈశ్వరయ్య, శరవణ, వెంకటాద్రి, ఆంజనేయులు, శ్రీనివాసులు, జగదీశ్వర్, చిన్నబ్బా, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## చల్లా బాబును కలిసిన జనసేన నాయకులు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఆదివారం పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డిని జనసేన పార్టీ నాయకులు కలిసి పుంగనూరులో పార్టీకి రావాల్సిన నామినేటెడ్ పదవులు గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలో పుంగనూరు సింగల్ విండో ఛైర్మన్ పగడాల రమణ జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్ టౌన్ ప్రెసిడెంట్ నరేష్ రాయల్ మండల ఉపాధ్యక్షుడు సుబ్రహ్మ ణ్యం నాయకులు అంబరీష్ నవీన్ రాయల్ కుమార్ పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

### చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఆగ్రహం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ,ఇది పూర్తిగా రాజకీయం ప్రేరేపితమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అరెస్ట్ వెనుక నిగూఢ కుట్ర దాగి ఉందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని సత్యవేడు నియోజకవర్గం చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు ఏ ఆధారాలతోనూ జరగలేద ని కేవలం ఒకరి వాంగ్మూలం ఆధారంగా దేశ ప్రజల గొంతుకై పార్లమెంట్‌లో ప్రశ్నలు వేస్తున్న నాయకుడిని అరెస్టు చేయడం అత్యంత నీచమైన చర్యగా చెబుతూ కేవలం ఓ రాజకీయ కుట్ర మాత్రమే దాగి ఉందని ఆయన తెలిపారు. మిథున్ రెడ్డి అరెస్ట్ ద్వారా ప్రజా ప్రతినిధుల గళాన్ని నెమ్మదిగా నిష్శబ్దం చేయాలనే కుట్ర కనిపిస్తోంది అని వ్యాఖ్యానించారు.ఇక రాష్ట్రంలో చట్టం,న్యాయం



కన్నా కక్షసాధింపు, అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ఇలాంటి రాజకీయ కక్ష సాధింపులకు చర్యలతో రాష్ట్రంలో అలజడి చెలరేగుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్క నాయకుడు ప్రజలు ఖండించాలని ఆయన కోరారు.